# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 15, నవంబర్ 2024 | 16 పేజీలు


## రాజన్న ఆలయాన్ని భవిష్యత్‌తరాల కోసం అభివృద్ధిచేసే ప్రయత్నం

**త్వరలోనే వేములవాడ ఆలయ అభివృద్ధి - ఎమ్మెల్యే, ప్రభుత్వ ఆది**

**సచివాలయంలో సమీక్షించిన మంత్రులు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**రాజన్న ఆలయ అభివృద్ధిపై రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ**



2లో...

వేములవాడ, ప్రభాతవార్త: చారిత్రాత్మకమైన వేములవాడ ఆలయాన్ని భవిష్యత్ తరాల కోసం అభివృద్ధి చేసే ప్రయత్నంలో ఉన్నామని, త్వరలోనే రాజన్న ఆలయాభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.




## ఆ వాహనాలు ఎవరివో...?

**ఎక్సైజ్ శాఖలో ప్రైవేట్ వాహనాలు వివరాలు వెల్లడించని అధికారులు**

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: అసలు ఆ వాహనాలు ఎవరివి. ఎందుకంత గోప్యత.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు వాహనాలు కేటాయించింది. మరి కరీంనగర్ మద్యనిషేధ, అబ్కారీ శాఖకు అప్పటి ప్రభుత్వం వాహనాలు కేటాయించలేదా లేక అధికారులు తీసుకోలేదా అనే విషయంపై అధికారులే సమాధానం చెప్పాలి. కరీంనగర్ జిల్లా పరిధిలో ఐదు సర్కిల్స్ ఉన్నాయి. అందులో కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, జమ్మికుంట, హుజూరాబాద్, తిమ్మాపూర్ లో ఎక్సైజ్ కార్యాలయాలు ఉండగా వారికి ఐదు వాహనాలు కేటాయించారు.

2 లో..



2లో...

## సర్వేతో ప్రవాసులకు మరిన్ని సంక్షేమ పథకాలు

**ఉత్సాహంగా నిర్భయంగా వివరాలు ఇవ్వాలి**

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గల్ఫ్‌కార్మికులు, ఎన్నారైల కుటుంబ సభ్యులు ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో ఉత్సాహంగా పాల్గొనాలని, నిర్భయంగా వివరాలు ఇవ్వాలని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్, అంబాసిడర్ డా.బిఎం వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు.

2 లో..

## బుల్డోజర్ దాడులను వ్యతిరేకించండి

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, గడిచిన సంవత్సరకాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కార్పోరేట్ల ప్రయోజనాల కోసం, ప్రక్షాళన పేరుతో మద్య తరగతి పేద ప్రజలపై హైడ్రా కొనసాగిస్తూ, అనాగారికమైన ప్రభుత్వ బుల్డోజర్ దాడులను వ్యతిరేకించండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ గురువారం విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో పిలుపునిచ్చారు.



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన | తేది:14.11.2024

2లో...

## భార్యను చంపి భర్త ఆత్మహత్య



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో భార్యను చంపి పురుగుల మందు సేవించి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ కు చెందిన మూదం వెంకటేశం(41) భార్య వసంతం (35) పొలం వద్ద తీసుకువెళ్లి కర్రతో తలపై కొట్టి చంపి వేశాడని తెలిపారు.

# ఆ వాహనాలు ఎవరివో..?

మొదటి పేజీ తరువాయి...


డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ సూపరిండెంట్ లకు మూడు వాహనాలు,రెండు ఎన్ఫోర్స్ మెంట్ కి ప్రైవేట్ వాహనాలు నడుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పది ప్రైవేట్ వాహనాలు మధ్యనిషెధ,అబ్కారీ శాఖ కార్యాలయం అధికారుల కోసం నడుస్తున్నాయి. ఎందుకీ ప్రైవేట్ వాహనాలు అబ్కారీ శాఖ అధికారులు ఉపయోగిస్తున్నారు..వాటికి నెలనెల ఎంత అద్దె పేమెంట్ చేస్తున్నారు అనే లెక్కలు అడిగితే వాటి వివరాలు చెప్పకపోవడం అబ్కారీ అధికారులకే సాధ్యం...ప్రైవేట్ వాహనాలు ఎవరెవరి దగ్గరి నుండి అద్దెకు తీసుకుని శాఖకు కేటాయించారు...నిబంధనల మేరకు అద్దె చెల్లిస్తున్నారా... ఆ వాహనాలు ఎవరి పేర్ల మీద ఉన్నాయి అనే అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి... ఏ ప్రైవేట్ వాహనాలు అధికారుల బినామీల పేర్ల మీద నడిపిస్తున్నారా అనే విషయంపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జారిపితే మాత్రమే నిజనిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. వివరాలు బయటకు ఇస్తే తమ అక్రమాలు ఎక్కడ బయటపడతాయో అనే ఉద్దేశ్యంతోనే కాలయాపన చేస్తుండడం ఆబ్కారీ(ఎక్సైజ్) శాఖ అధికారులకే చెల్లింది.




# కాంగ్రెస్ ప్రభుత్వ బుల్డోజర్ దాడులను వ్యతిరేకించండి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనాల కోసం దూకుడుగా పనిచేస్తుందని, పౌరుల ప్రాథమిక హక్కులను వారు జీవించే హక్కులను కాలరాస్తున్నదని, కార్పోరేట్లకు రాష్ట్రాన్ని కట్టబెట్టడానికి ఆర్థిక, అభివృద్ధి పేరుతో సులభతర వాణిజ్య విధానం అమలు చేస్తూ, కార్పోరేట్ సంస్థల విస్తృత పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. హైద్రాబాద్ నగరాన్ని ప్రపంచీకరణ (గ్లోబలేజేషన్) ప్రపంచ స్థాయి గ్లోబల్ హైద్రాబాద్ నిర్మించే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మూసినది సుందరీకరణ, రివర్ బెడ్ ప్రక్షాళన, హైద్రాబాద్‌లో అక్రమ కట్టడాల పేర్లతో రివర్ బెల్ట్ డెవలప్‌మెంట్స్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎంఆర్డిసిఎల్) కార్యచరణ చేస్తూ, హైడ్రా (హైద్రాబాద్ డిసాజస్టర్ రెస్పాన్స్ ఆండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ప్రత్యేక విభాగాలను ఏర్పరచి, వాటిని విస్తృత అధికారాలను కట్టబెట్టి, రాష్ట్రంలో బుల్డోజర్ల పాలన కొనసాగిస్తున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ఆగ్రహం వ్యక్తం చేసారు. మూసినదిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, చారిత్రక కట్టడాలను నిర్మించడానికి దేశీ, విదేశీ కార్పోరేట్ల వేల కోట్ల పెట్టుబడులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. మూసినది ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరును అందించడానికి పరిశుభ్రమైన చర్యలు చేపట్టడం లేదు అని, మావోయిస్టు నేత తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. పరిశ్రమల నుండి, నగరం నుండి వెలువడుతున్న వ్యర్థ పదార్థాల నుండి ఏర్పడుతున్న కాలుష్యం, మూసినదికి చేరుతున్నాయని, వాటి నివారణ చర్యలు చేయకుండా నీటి శుద్ధి చేయకుండా, వీటన్నింటికి కారణం కేవలం మూసి పరివాహాక ప్రాంత ప్రజలను బాధ్యులను చేయడం ప్రభుత్వ కుటీల నీతి అని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. హైద్రాబాద్ నగరంలో అక్రమ కట్టడాల పేరుతో అక్రమంగా నిర్మించిన బడా, బడా వ్యక్తుల, సంస్థల పెద్ద పెద్ద అంతస్తులను రేవంత్ ప్రభుత్వం వదిలివేసి, గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన అన్ని రకాల అనుమతులతో ఇండ్లు నిర్మించుకుని, దశాబ్దాలుగా నివాసం ఉంటున్న మధ్య తరగతి పేద ప్రజలను ఆక్రమణదారులుగా ప్రభుత్వం ప్రకటించిందని, న్యాయపరమైన అనుమతులను ప్రక్కన పెట్టి ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, ప్రభుత్వం నుండి నోటీసులు కానీ, ప్రజలకు ఇవ్వకుండా అధికార దాహంతో, దౌర్జన్యపూర్వకంగా, ఆకస్మికంగా రాత్రికి రాత్రి వచ్చి బుల్డోజర్లతో కష్టజీవులు నిర్మించుకున్న నివాసాలను కూల్చివేసి, సామాన్య ప్రజలు జీవించే హక్కులను ప్రభుత్వం హరించివేస్తుందని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ఆగ్రహం వ్యక్తం చేసారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలం దామగుండంలో విఎల్ఎఫ్ (వెరీ లె ఫ్రిక్వెన్సీ), కమ్యూనికేషన్ ప్లాంట్స్ మిషన్ (నేవిరాడర్) స్టేషన్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట ప్రభుత్వం అనుమతులు కల్పించిందని, దామగుండంలో నెవిరాడర్ స్టేషన్ నిర్మాణం కోసం, రిజర్వ్ ఫారెస్టుకు సంబంధించిన 2900 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పగించిం దన్నారు. దీనితో సహజసిద్ధమైన అనంతగిరి కొండలు ఉన్న రిజర్వ్ ఫారెస్టు ధ్వంసం అవుతుందని, ఆ అడవిపై ఆధారపడి జీవినం సాగిస్తున్న వేలాది మంది జీవించే హక్కును వారు కోల్పోతున్నారని మావోయిస్టు నేత తన లేఖలో పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచెర్ల గ్రామంలో ఫార్మసిటీని నిర్మించి, ప్రాకృతిక వనరులతో పాటు రైతుల పంట భూములను కొల్లగొట్టడానికి ప్రభుత్వం పథకం వేసిందని, భూములు కోల్పోతున్న రైతులు జీవన మరణ పోరాటంలో లగచెర్ల గ్రామ ప్రజలు మిల్టంట్ ఉద్యమం చేపట్టారని, ప్రజలు న్యాయమైన పోరాటాన్ని వక్రీకరించి, రైతులపై కేసులు పెట్టి, ఇబ్బందులకు గురి చేస్తున్నారని మావోయిస్టు నేత తన లేఖలో దుయ్యబట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా అక్కడి ప్రజల ఉద్యమబాట పట్టారని, ప్రజాఉద్యమాన్ని అనిచివేయడానికి, ఆ ఉద్యమానికి నాయకత్వం వహించిన ఉపాధ్యాయున్ని విధుల నుండి సస్పెండ్ చేసారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో వివరించారు. ప్రజల పక్షాన, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించేవారి గొంతును నొక్కుతున్నారని జగన్ తన లేఖలో ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణీయ హిందూత్వ కేంద్ర ప్రభుత్వం అంటకాగుతూ మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంలో విప్లవకారులపై ఫాసిస్టు దాడులు కొనసాగిస్తున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆధేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం, దామెరతోగు గ్రామాల వద్ద వందలాది పోలీస్ బలగాలను మోహరించి, కామ్రేడ్ నల్లమారి అశోక్‌ను ఇదే జిల్లాలో కర్కగూడెం మండలం, రఘునాథాపాలెం గ్రామం వద్ద ఆరుగురు విప్లవకారులను పాశవికంగా హత్యలు చేసారని తన లేఖలో జగన్ పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న విద్వాంసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనో.. బాధ్యత రాహిత్యం వల్లనో జరుగుతున్నది కాదని, ఉద్దేశపూర్వకంగా కార్పోరేట్ల లాభాల కోసం కొమ్ముకాస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారు నమ్మిన బంటునని, నిరూపించుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడని, పెట్టుబడులలో వాటా పెద్ద మొత్తంలో కమీషన్‌లు పొందుతున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ప్రజాలారా.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ల అనుకూల ప్రజావ్యతిరేక, అప్రజాస్వామిక, పాశవిక పాలనను ఖండించాలంటూ అక్రమ కట్టడాలు, మూసినది ప్రక్షాళన పేరుతో మధ్యతరగతి, పేద ప్రజలపై కొనసాగిస్తున్న హైడ్రా దాడులను వ్యతిరేకిస్తూ, విరోచితంగా పోరాటాలు చేపట్టాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

జగన్
అధికార ప్రతినిధి

# నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్‌నగర్‌లో నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకలలో భాగంగా నారాయణ పాఠశాలలో జిఎం గోపాల్‌రెడ్డి,ఎజిఎం చైతన్య రావు,ఆర్ఐ సత్యం రావు,ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రవి,ప్రియా,ముఖ్య అతిథులుగా విచ్చేశారు.పాఠశాల ప్రధానోపాద్యాయులు గట్ట ప్రకాష్ మాట్లాడుతూ బాలల దినోత్సవం గొప్పతనాన్ని భారతదేశ సమాజం నిర్మాణానికి నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో అకాడమిక్ డీన్ మనోజ్,విపి సంధ్య,కవిత,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# రాజన్న ఆలయాన్ని భవిష్యత్ తరాల కోసం అభివృద్ధి చేసే ప్రయత్నం



మొదటి పేజీ తరువాయి...

సచివారంలో గురువారం మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు నిర్వహించిన ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి గురించి అన్ని విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌళిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించి, వివరణాత్మక మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించామన్నారు. సులభతరమైన ట్రాఫిక్ ప్రవాహాన్ని, మెరుగైన సౌకర్యాన్ని భక్తులకు అందించే విధంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు పార్కింగ్ కోసం ఏర్పాట్లను చూడాలని అన్నారు. సామాజిక కార్యక్రమాల ద్వారా దాతల నుంచి విరాళాలను సేకరించి పనిలో నిగమ్నం కావాలని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని అదనపు నిధులు కేటాయించాలని కోరుతామని అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు భక్తి సంగీతాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. వేద పాఠశాల స్థాపన, బిల్వ వనాన్ని విస్తరించాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదంతో విమాన గోపురానికి 6కోట్ల నిధులతో కూడిన 16 కిలోల బంగారు తాపడాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిల్వ ఉన్న వెండిని స్థానిక దేవతల విగ్రహాల తయారీకి వినియోగించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ, దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కమిషనర్ హనుమంతు, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్ రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సర్వేతో ప్రవాసులకు మరిన్ని సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి...



సామాజిక ఆర్థిక,ఉపాధి రాజకీయ,కుల వివరాల సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే బిఆర్ఎస్,బిజెపిలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రవాసీ కుటుంబాలకు కోరారు. గల్ఫ్ కార్మికులు,ఎన్నారైలకు మరిన్ని సంక్షేమ పథకాలు రూపకల్పన చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని డా.వినోద్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపి భర్త ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

అటుగా వెళ్లిన స్థానికులు దంపతుల మృతదేహాలు కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు . శాంతినగర్ లో దంపతుల ఆత్మహత్యలు కలకలం రేపింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దంపతులకు కూతురు, కొడుకు ఉన్నారు.

# తాగునీటి సమస్య రావద్దు

### నిజాంబాద్ ఎంపీ అరవిందు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త..:** జగిత్యాల పురపాలక సంఘ జగిత్యాల పురపాలక సంఘపరిధిలో అమృత్ 2.0 (వాటర్ సప్లై పథకం)ద్వారా 38.60 కోట్ల నిధులతో నీటి సరఫరా ప్రాజెక్టు భూమి పూజ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా॥ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు పదాధికారులు నాయకులు అధికారులు పాల్గొన్నారు. పరిధిలో అమృత్ 2.0 (వాటర్ సప్లై పథకం)ద్వారా 38.60 కోట్ల నిధులతో నీటి సరఫరా ప్రాజెక్టు భూమి పూజ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ గారితో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఫేక్ ట్రేడింగ్ యాప్ ద్వారా రూ.69 లక్షల టోకరా**
**- ముగ్గురు సైబర్ నిందితుల అరెస్ట్.**

**మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



సైబర్ నేరాల పట్ల, ఫేక్ ట్రేడింగ్ యాప్ ల తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణానికి చెందిన ఓ వైద్యుడు వద్ద రూ. 69 లక్షలు కాజేసిన ముగ్గురు సైబర్ నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. సిఐ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం.. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ అండ్ బిజినెస్ లో మెటుపల్లి కి చెందిన వైద్యుడు ఇన్వెస్ట్ చేయడానికి ఓ లింకు ఓపెన్ చేశారు. దీనికి వారు వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి మొదట రూ. యాభై వేలు ఆ తర్వాత రూ. 50,000 పంపాలని సూచించారు , ఆయన వారు చెప్పినట్టుగా చేసి సొమ్ము పంపించారు. అనంతరం ఐపిఓ సబ్స్క్రైబ్ చేయాలని లేకపోతే క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుందని భయపెట్టారు. ఇలా పలు దఫాలుగా వైద్యుడి వద్ద నుండి మొత్తం రూ. 69 లక్షలు లాగేసారు. డబ్బు పంపించిన అనంతరం తాను మోసపోయాను అని వైద్యుడు గ్రహించి 1930 నెంబర్ కు ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేక పోలీసు బృందంతో దర్యాప్తు ప్రారంభించారు. పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ కు చెందిన సుమేష్ కపూర్, హిమాచల్ ప్రదేశ్ కు చెందిన రాజీవ్ సింగ్, జితేందర్ కుమార్ లను పట్టుకొని విచారించారు. సుమేష్ కపూర్ అక్కడ పలు బ్యాంకుల్లో రుణాలు ఇప్పిస్తూ బ్రోకర్ గా పనిచేస్తుండగా, రాజీవ్ సింగ్ , జితేంధర్ కుమార్ లు సేల్స్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. వీరికి పంజాబ్ రాష్ట్రం జలంధర్ లో బ్యాంకులో పనిచేసే అర్జున్ చౌహాన్ తో పరిచయం ఏర్పడింది. కమిషన్ కోసం బ్యాంక్ ఖాతా ఇచ్చే మూల్స్ గా వ్యవహరిస్తే ఖాతాలో జమ అయ్యే డబ్బుకి రెండు శాతం కమిషన్ కమిషన్ ఇస్తామని చెప్పాడు. దీనికి వారు అంగీకరించారు. వైద్యుడి డబ్బులు 24 ల క్షలు వారి ఖాతాలో జమవ్వగా, మరో దేశంలో ఉండే రాజ్ అనే వ్యక్తికి పంపించారు. ఇందుకు రూ. 2 లక్షల కమిషన్ పొందారు. ఖాతాలను గుర్తించిన పోలీసులు వైద్యుడికి 10 లక్షలు రిఫండ్ చేయించారు. మరో రూ. 24 లక్షలను ఫ్రిజ్ చేయించారు. వీరంతా దుబాయ్ లోని ఓ ముఠా ద్వారా ట్రాన్సాక్షన్స్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నెల 11న జలంధర్ లో ముగ్గురిని అదుపులోకి తీసుకొని 15 బ్యాంకు ఖాతాలు, 10 చెక్ బుక్స్, 20 డెబిట్, క్రెడిట్ కార్డులు, 3 సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్ లు, 14 సిమ్ కార్డులు సీజ్ చేసి జలందర్ కోర్టులో హాజరు పరిచారు. ట్రాన్సిట్ వారంట్ ద్వారా మెట్ పల్లి తీసుకొచ్చి ఇక్కడి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. ఇట్టి సైబర్ నిందితులను చాకచక్యంగా పట్టుకున్న డిఎస్పీ వెంకట రంగారెడ్డి, మెటుపల్లి, కోరుట్ల సిఐ లు నిరంజన్ రెడ్డి, సురేష్ బాబు, మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ తదితర పోలీసు సిబ్బందిని తెలంగాణ సైబర్ సెక్యూరిటి బ్యూరో డైరెక్టర్ శిఖగోయల్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## కాట్రపల్లిలో ఎలుగుబంటి సంచారం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో గురువారం ఎలుగుబంటి సంచరించింది. గ్రామానికి చెందిన గంగాధరి వనమ్మ అనే మహిళా రైతు పొలంలో పనిచేస్తుండగా ఎలుగుబంటి వచ్చి దాడి చేసి గాయపరిచి వెళ్ళిపోయింది. వెంటనే గాయపడ్డ రైతును హుజురాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. గాయపడిన మహిళ తలకి, చేతులకు గాయాలయ్యాయి. ఎలుగుబంటి సంచారం చేస్తున్న విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలపడంతో వారు గ్రామంలోని పలు ప్రాంతాల్లో వెతికారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో వాహనదారులకు ౧ తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ సైన్ల దామోదర్ శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా, లొత్తునూర్ గ్రామానికి చెందిన మద్దెల ప్రభాకర్ గొల్లపల్లిలో జరుగుతున్న శుభకార్యానికి హాజరై తిరిగి వెళుతుండగా అబ్బాపూర్ గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో దామోదర్ కాలు విరిగింది. ప్రభాకర్ తలకు గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ లో ఈఎంటి మహేష్, పైలెట్ రాజశేఖర్‌లు ప్రథమ చికిత్స అందించి జగిత్యాల ఆసుపత్రికి తరలించారు..

## ఘనంగా బాలల దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భారత తొలి ప్రధాని దివంగత జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం గొల్లపల్లి మండల కేంద్రం లోని పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిభా పాఠశాల, ఎంజెపి గురుకుల పాఠశాల, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల సమక్షంలో మోడల్ స్కూల్లో టీచర్లు కేక్‌కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి, కెజిబివి ఎస్‌వో ఎంజెపి గురుకుల పాఠశాల ప్రాధానోపాధ్యాయులు సుస్మిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

**ఇరువురి పై కేసు నమోదు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజి వద్ద గురువారం సాయంత్రం గంజాయి విక్రయానికి వచ్చిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా గంగాధర గ్రామానికి చెందిన జంగిల్ సందీప్, ఎండి రహీం అను ఇరువురు వ్యక్తులు గంజాయి విక్రయానికి రాగా వారి వద్ద నుండి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిరువురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

## వేదవ్యాస హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:




కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస పాఠశాలలో గురువారం నెహ్రు 136వ జయంతి నీ పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా జరుపు కొన్నారుఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గుర్రం దివాకర్ మాట్లాడుతూ పిల్లలు మంచి పౌరులుగా ఎదిగి దేశ అభివృద్ధి నిర్మాతలుగా ఉండాలని కోరారు మన సంస్కృతి సంప్రదాయాలను వాటిని కాపాడే బాధ్యత రేపటి పౌరులుగా ఎదిగి నిలబడాలని సూచించారు అనంతరం పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను తల్లిదండ్రులను అలరించాయిఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ప్రిన్సిపల్ కోట సదయ్య పేరెంట్స్ కమిటీ మెంబర్స్ రాజశ్రీ సబితా ఫాతిమాదేవి ఫాతిమా బివి బిబి తోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు

ధర్మపురి, ప్రభాతవార్త :

రైతుల సంక్షేమం కోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తాయని ధర్మపురి జైన ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సౌల్ల నరేష్ అన్నారు. 71వ వ్యవసాయ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ధర్మపురి మండల కేంద్రంలోని సహకార సంఘంలో సహకార సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జైన సహకార సంఘం అధ్యక్షుడు సౌల్ల నరేష్‌లు ఆయా కార్యాలయాల్లో గురువారం జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘ వారోత్సవాలు ఈనెల 20 వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కుటుంబ కలహాలతో యువకుని ఆత్మహత్య

కొనరావుపేట, ప్రభాతవార్త.



కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురైన కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంట దుర్గయ్య రాజవ్వల కుమారుడు లచ్చయ్య (23) గత పది రోజుల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. లచయ్య గత కొంత కాలంగా దుబ్బాకలో ఉంటున్నాడని, కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురై పది రోజుల క్రితం గడ్డి మందు తాగాడని, ఈ క్రమంలో అతన్ని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, పరిస్థితి విషమించడంతో గత రెండు రోజుల క్రితం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. చికిత్స పొందుతున్న లచ్చయ్య పరిస్థితి మరింత విషమించి మృతి చెందాడని తెలిపారు. కాగా మృతుని అంత్యక్రియలు కొండాపూర్‌లో నిర్వహించారు. మృతునికి భార్య సంధ్య ఉన్నారు.

## వృద్ధాప్యంతో 95ఏళ్ల వృద్ధురాలు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన చిలుక లచ్చయ్య అనే 95 ఏళ్ల వృద్ధురాలు గురువారం మృతి చెందింది. మృతురాలి భర్త చిలుక నర్సయ్య ప్రముఖ స్వాతంత్ర సమరయోధునిగా గుర్తింపు పొందాడు. గ్రామానికి చెందిన లచ్చవ్వ వృద్ధాప్యం కారణంగా మృతి చెందగా అంత్యక్రియలను నిర్వహించారు. మృతురాలికి ఐదుగురు కుమారులు కృష్ణహరి, శంకర్, ప్రభాకర్, రవి, రమేష్, కూతుళ్లు దేవేంద్ర, సరోజన ఉన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని పచ్చునూరు గ్రామానికి చెందిన ముడగాని కనుకయ్య (50) గీత కార్మికుడు తాడి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గురువారం గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మృతుడు కనకయ్య గౌడ్ రోజులాగే కల్లు గీసేందుకు తాటి చెట్టు పైకి ఎక్కగా ప్రమాదవశాత్తు కాలుజారి పైనుండి కిందపడి మృతి చెందాడు. అటుగా వెళ్లిన గొర్ల కాపర్లు చెట్టు కిందపడి విగతజీవిగా మారిన కనకయ్య గౌడ్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యుల సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వరుస ప్రమాదాలతో గీత కార్మికులు ఆందోళన చెందడం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన సేఫ్టీ కిట్లు అందించి తాడిచెట్టు ప్రమాదాలను నివారించాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని కోరారు. మృతుని కుటుంబానికి వెంటనే ఎక్స్‌గ్రేషియా అందించి ధహన సంస్కారాల కోసం బీసీ కార్పొరేషన్ నుంచి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తాళం వేసున్న ఇంట్లో చోరీ

**- 3తులాల బంగారం, 27తులాల వెండి అపహరణ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



తాళం వేసున్న ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, వెండి అపహరించుకుపోయిన ఘటన కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వట్టిమల్ల గ్రామానికి చెందిన సుంకి లాస్య, తన అత్తమ్మ పుష్పలతతో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారని, పుష్పలత కూతురు డెలివరీ ఉందని ఈనెల 10న ఇంటికి తాళం వేసి ఆసుపత్రికి వెళ్లారని తెలిపారు. కూతురును ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసుకొని గురువారం ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళం పగలగొట్టి ఉందని, లోపలికి వెళ్లి చూడగా, బీరువా తెరిచి ఉండటంతో దొంగలు పడ్డట్లు తెలుసుకున్నారని, బీరువాలో ఉన్న 3 తులాల బంగారం, 27తులాల వెండి పట్టీలు దొంగలు అపహరించుకుపోయారని బాధితురాలు లాస్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చోరీ జరిగిన వెంటనే క్లూస్ టీం పరిశీలించి, ఫింగర్ ప్రింట్స్ తదితర వివరాలను సేకరించారు

# పట్టణంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని లిటిల్ జీనియస్, సాయి జీనియస్, కేరళ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, అసెంషన్, విశ్వశాంతి, కోరుట్ల పబ్లిక్ స్కూల్‌లతో పాటూ పట్టణంలోని గడి స్కూల్, ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల, బాలుర పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చి అమూల్యవరమేనన్నారు. అభం శుభం తెలియని ఆ పసి మనుషులు, పువ్వుతోటలో అప్పుడే పరమళించిన పువ్వులుగా పరిగణిస్తారన్నారు. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహిం చేందుకు గానూ ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ నవంబర్ 14న బాలల దినోత్సవానికి రూపకల్పం చేసింది. ప్రపంచ మంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు కోసం పలు చర్యలు చేపట్టడమే బాలల దినోత్సవ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు బండి మహదేవ్, రాధాకృష్ణ, వినోద, చౌకి రమేష్, ఎంఎ.బారీ, సెలీనాబారీ, తుమ్మనపల్లి సత్యనారాయణ, సోఫ్బి ఆంటోని, మెరినా, గడి స్కూల్ ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ పోతుగంటి మంగ, ఉపాధ్యాయులు పూర్ణచందర్, ధనలక్ష్మీ, సుమలత తదితరులు

## కనుల పండువగా తెప్పోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం కుంకుమార్చన, నిత్యహోమంతో పాటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం స్వామి, అమ్మవార్లకు తెప్పోత్సవం కార్యక్రమం కనుల పండువగా చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, అర్చకులు వెంకటరమణ, కట్కం రాజేశం, బర్కం గంగలక్ష్మీ, నర్సయ్య, గ ంద్ర గోపాల్‌రావు, ద్యాగ రాజరెడ్డి, పోతుగంటి రాజేశంగౌడ్, పిట్టల రమేష్, నూతుపెల్లి మధు, మాజీ స ర్పంచ్ తోట శారధలింగారెడ్డి, మాజీ ఎంపీపీ తోట నారాయణ, సత్యంరావు, విఠల్ రవీందర్‌రెడ్డి, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల కోర్టుకి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన సీనియర్ న్యాయవాది గోనె రాజేష్‌ఖన్నాను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఏజీపీ రాజేష్‌ఖన్నాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, న్యాయవాదులు రోజా, సురేష్, రమణమూర్తి, సత్యార్థప్రకాశ్, కిశోర్, సదాశివరాజు, శ్రీపతిరావు, రమేష్, ఆంజనేయులు, రాంగోపాల్, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయాన్ని అత్యంత ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలి

మంత్రి కొండా సురేఖ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



చారిత్రాత్మకమైన వేములవాడ ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించే, అభివృద్ధి చేసే ప్రయత్నంలో తెలంగాణ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని సచివాలయంలో గురువారం విస్తృత సమీక్ష సమావేశం జరిగింది. సమీక్ష సమావేశంలో బిసి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోయే 100 సంవత్సరాల పాటు ఆలయ సముదాయాన్ని దాని పవిత్రత, నిర్మాణాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో పునరుద్ధరణ ప్రాముఖ్యతను, సాంప్రదాయ ఆగమ శాస్త్రాల అభివృద్ధికి కట్టుబడి ఉండటానికి మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసారాన్ని ఆమె నొక్కిచెప్పారు. వివిధ మౌళిక సదుపాయాల పెరుగుదలల పై దృష్టి సారించి వివరణాత్మక మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సులభతరమైన ట్రాఫిక్ ప్రవాహాన్ని, భక్తులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాల కోసం పార్కింగ్ ప్రాంతాలను వేరు చేయడం ప్రధాన చర్యలు అని పేర్కొన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, దాతృత్వ వ్యక్తుల నుండి విరాళాల ద్వారా నిధుల అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టును మద్ధతుగా సిఎం రేవంత్ రెడ్డి అదనపు నిధులను అభ్యర్థించాలని ఆమె యోచిస్తున్నట్లు కూడా సూచించింది. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు భక్తులకు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించేందుకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, భక్తి సంగీతాన్ని క్రమం తప్పకుండా ప్లే చేయాలని అన్నారు. వేద పాఠశాల స్థాపన, బిల్వ వనాన్ని విస్తరించాలని, అదనంగా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా కొత్త ధర్మగుండ కోసం ప్లాన్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సిఎం రేవంత్ రెడ్డి ఆమోదంతో విమాన గోపురానికి బంగారు తాపడం కోసం 16 కిలోల బంగారం, 6 కోట్ల నిధులతో కూడిన మహత్తర కార్యక్రమం త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఉన్న వెండి నిల్వలను స్థానిక దేవతల విగ్రహాల తయారీకి, ఆలయ అధ్యాత్మిక సమర్పణలను పెంచేందుకు వినియోగించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భూసేకరణ, సమగ్ర ప్రాజెక్టు ప్లానింగ్ పై ఎండోమెంట్ అధికారుల నుంచి సమగ్ర నివేదికను మంత్రి కోరారు. ఎండోమెంట్ కమీషనర్ హనుమంతు, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు ఎండో మెంట్ కమీషనర్లు కృష్ణవేణి, జ్యోతి, వేములవాడ ఆలయ ఈవో వినోద్, కంచి కామకోటి పీఠం సలహదారు గోవింద హరి, స్థపతి ఎన్ నాయగన్, ప్రధాన అర్చకుడు ఉమేష్, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

రామగిరి ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం కమాన్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం లో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతో అలరించాయి. ముఖ్యంగా తల్లిదండ్రులతో పాటు విద్యార్థులను ప్రోత్సహించాలని వారి చదువు పట్ల శ్రద్ధ కనబరిచేలా చూడాలని అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం పెట్టడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపే మొగ్గుచూపుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లందుల విజయ్ కుమార్ మన టీవీ అధికారి పీఎం షేక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాసంతి ఎంపీడీవో లలిత పాఠశాల చైర్మన్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



స్వాతంత్ర సమరయోధుడు, భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను స్థానిక జువ్వాడి భవన్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ గారికి పిల్లల పట్ల ఉండే మక్కువకు నిదర్శనమన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బ్రిటీష్ వారి పాలన నుండి మన స్వాతంత్రం కోసం సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధుడు అని, దేశం కోసం 15 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపిన మహనీయుడన్నారు. పిల్లలను మరియు వారి అమాయకత్వాన్ని గౌరవించడానికి మరియు పిల్లలతో నెహ్రూ గారికి ఉన్న మక్కువ వల్ల నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చిట్యాల లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయూబ్, రాజు కండ్లె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ బంధువు మృతి పట్ల ఘన నివాళి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త:



కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ సమీప బంధువు అల్లాల భాగ్యమ్మ గురువారం మృతి చెందింది. విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గోత్రాలు భాగ్యమ్మ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే పట్టణానికి చెందిన గుర్రాల రాములు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని డిపో ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే 8374534961 ఫోన్ నెంబర్ కి కాల్ చేసి తెలపాలని కోరారు.

## స్వచ్ఛధనం, పచ్చదనం పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛధనం, పచ్చదనం పై తెలంగాణ సాంస్కృతిక సారథి సారథ్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం అని కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి బట్ట సంచులను వాడాలని, మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళ ప్రదర్శన ఇచ్చారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని దిశ చైర్మన్, నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం చైర్మన్ ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, గౌతంరెడ్డిలతో కలిసి చైర్మన్ కేంద్రప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ అరవింద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు విశ్వసనీయంగా పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగం చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్‌రూంలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. జగిత్యాల జిల్లాను స్మార్ట్ సిటీలో భాగం చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా సమావేశంలో అమృత్ పథకం, సమగ్ర శిక్ష అభియాన్ నేషనల్ హైవేస్ గ్రామీణ సడక్ యోజన నేషనల్ హెల్త్ మిషన్ ఆవాస్ యోజన సెంట్రల్ ఫండ్ ద్వారా వివిధ రోడ్ల ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం మెట్రిక్ స్కాలర్‌షిప్ లేబర్ డిపార్ట్మెంట్ మైనార్టీ స్కూల్ నేషనల్ లైట్ మిషన్ స్వచ్ఛ భారత్ పిఎం సమ్మిధిపై రివ్యూ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వచ్ఛ భారత్ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఉపాధి హామీ విద్యుత్, మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం ముందుగా జిల్లాలోని ఆర్మూర్ మంచిర్యాల ఎన్‌హెచ్-63 జగిత్యాల డివిజన్లో కోరుట్ల మెట్‌పల్లి జరుగుతున్న నాలుగు వరుసల రోడ్డు పనులను త్వరితగతిన చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఈజీఎస్ నిధుల కింద జిల్లాలో మంజూరైన రోడ్లు బ్రిడ్జిల్ని దమ్మన్నపేట కాచారం రోడ్డును పూర్తి చేయాలని తెలిపారు. అమృత పథకం కింద జిల్లాలో మొత్తం జరుగుతున్న ప్రాజెక్టు వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లాలో పిహెచ్ సెంటర్ 70 సబ్ సెంటర్ 150 అధికారులు తెలిపారు. ఆకార్యక్రమంలో డిఆర్డీవో, రఘువరన్, మున్సిపల్ చైర్పర్సన్లు, అడువాల జ్యోతి, మోర హనుమండ్లు, వివిధ జిల్లా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై దాడి చేసిన వారిపై పిడియాక్ట్ పెట్టాలి

**టీఈ జెఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్**

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులు, ఉద్యోగులపై దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలని టీఈ జెఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి తదితర అధికారులపై లగచర్ల గ్రామంలో జరిగిన దాడికి నిరసనగా రాష్ట్ర బవ్యాప్తంగా టీఈ జెఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇటువంటి దాడి మరోసారి పునరావృతం అయితే 10 లక్షల మంది ఉద్యోగులకు నాయకత్వం వహించే 206 ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల భాగస్వామ్యంతో ఉన్న జెఏసీ ఉద్యమ కార్యాచరణకు పిలుపునిస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో దాడికి నిరసనగా భోజన విరామ సమయంలో ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో, ట్రెసా, పెన్షనర్ల సంఘం, పిఆర్టీయు నాయకులు, ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**ఎండపల్లి, ప్రభాతవార్త :**




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ కటారి రేవంత్‌రావు, రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్, ఐసిడిఎస్ పెద్దపల్లి సిడిపివో కవిత, జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్రాండీనా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, కోశాధికారి కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్లు ఇప్ప మల్లేశం, నాడెం శ్రీనివాస్, లయన్స్ సభ్యులు ఉప్పలంచ దయానంద్, కొత్త మోహన్, సంపత్ పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**- మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

నేటి బాలలే రేపటి పౌరులని, సంస్కృతి సంప్రదాయ కళలను నేర్పుకోవాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్రంలోని మౌంట్ కార్మెల్ హైస్కూల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం స్కూల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన హర్షణీయం అన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**బీర్‌పూర్, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తుంగూర్ గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు పలు కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేశారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉన్న పిల్లలు సంతోషంతో ఉత్సాహంగా తమ జీవితాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపాధ్యాయులు పడే తపనను కల కట్టినట్లు చూస్తూ భవిష్యత్తులో తాము కూడా ఉపాధ్యాయులుగా ఎదగాలని లక్ష్యాలను ఏర్పరచుకున్నారు. జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**ఎండపల్లి, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.రాజిరెడ్డి కుమారుడు జగిత్యాల ప్రముఖ వైద్యులు రాష్ట్ర ఐఎంఎ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి.గురువారెడ్డి, శిరీష దంపతులు శుక్రవారం రోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు రుద్రాభిషేకం జరుపబడును. సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల వేదమంత్రాలతో జరుపబడును. అనంతరం అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# కార్తీక పౌర్ణమి రోజు దేవాలయం వరకు వాహనాలకు అనుమతి లేదు

**- సిఐ రాం నర్సింహారెడ్డి**

**ధర్మపురి, ప్రభాతవార్త :**

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 15న ధర్మపురి క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తులకు అసౌకర్యం కలగకుండా వాహనాలను దేవాలయం వరకు తీసుకురాకూడదని స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి సూచించారు. స్థానిక నంది చౌక్ నుండి, గోదావరి ఒడ్డు నుండి, బ్రాహ్మణ సంఘం నుండి దేవాలయానికి వెళ్లే భక్తులు వాహనాల్లో వెళ్లడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. క్షేత్రానికి వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలను నంది చౌరస్తా సమీపాన గల కూరగాయల మార్కెట్ వద్ద, హరిత హోటల్ పక్కన, మంగలిగడ్డ, బ్రాహ్మణ సంఘ భవన సమీపాన ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో నిలపాలని ఆయన పార్కింగ్ చేసుకోవాలని సిఐ సూచించారు.

# అకాడమిక్ హైగ్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :**



జాతీయ బాలల దినోత్సవాన్ని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలో కృష్ణానగర్ బైపాస్‌రోడ్డులో గల అకాడమిక్ హైగ్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పిల్లలు డాన్స్‌లు సాంస్కృతిక వివిధ రకాల కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలు ఎంతో విశిష్టమైనవని, భారతదేశానికి ప్రపంచం వ్యాప్తంగా ఎనలేని గుర్తింపుని తెచ్చిందని గుర్తుచేసుకున్నారు. నవీన్‌రెడ్డి మాట్లాడుతూ బాలల ద్వారా లోకంలో సంతోషం వెల్లువిరుస్తుందని చెప్పారు. బాలల దినోత్సవం పిల్లలకు ఒక గొప్ప పండుగ అని, వారు అనేక రకమైన వినోదాత్మక కార్యక్రమాలు చేస్తారని విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని తల్లిదండ్రులు సైతం వారి పిల్లల అభీష్టం మేరకు కార్యక్రమాలను నిర్వహించి వారిలో దాగిన ప్రతిభను వెలికితీసి ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికై పలు క్రీడా పోటీలు నిర్వహించి నూతనోత్సవాన్ని నింపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**

దయాబెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నంది కూడలి వద్ద ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సుమారు 120 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అలాగే మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ, వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, లయన్స్ క్లబ్ బాధ్యులు డా. ఇందారపు రామకృష్ణ, అప్పాల రాజలింగం, బొజ్జల మోహన్, మురికి శ్రీనివాస్, రంగ హరినాథ్, మామిడాల రవీంధర్, పైడి మారుతి, గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కొమిరెడ్డి జ్యోతి అక్క మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి, అర్బన్ ప్రభాతవార్త:

మెట్పల్లి మాజీ శాసన సభ్యురాలు కొమిరెడ్డి జ్యోతమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందడం బాధాకరమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు మెట్పల్లి పట్టణంలోని కొమిరెడ్డి స్వగృహంలో ఈరోజు ఆమె కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్ ను కలిసి పరామర్శించారు అనంతరం కొమిరెడ్డి జ్యోతి అమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు రవీందర్ గౌడ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన కృష్ణారావు మెట్టుపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోడూరి రఘువీర్ గౌడ్ గుండెపోటుతో ఆకస్మికంగా బుధవారం మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం మేట్ పల్లి పట్టణంలోని రవీందర్ గౌడ్ స్వగృహంలో మృతదేహకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్టుపల్లి పట్టణాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ



నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, జాజాల జగన్ రావు ,పుప్పాల ప్రభాకర్, పూదరి నర్సాగౌడ్, షేక్ మహమ్మద్ తదితరులు ఉన్నారు

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ కమిటీ పక్షాన సేవలు అందించేందుకు కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూన గోవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ కూన గోవర్ధన్ మార్కెట్ కమిటీ కార్యాలయంకు రాగా.. వ్యవసాయ కమిటీ కార్యదర్శి ఎం ఇంద్రసేనారెడ్డి పుష్పగుచ్చంతో ఆహ్వానం పలుకగా, అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొని పాలక వర్గాన్ని సన్మానించారు. అనంతరం చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన కూన గోవర్ధన్ మాట్లాడుతూ.. తమ గురువు కల్వకుంట్ల సుజిత్ రావు ఆశీస్సులతో చైర్మన్ బాధ్యత తీసుకున్నానని వారికి, జిల్లా మంత్రులకి, ఎమ్మెల్సీ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు నష్టం జరుగకుండా కార్యాలయ అధికారుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి చేస్తానని, నూతన భవన నిర్మాణానికి కల్వకుంట్ల సుజిత్ రావు సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని అన్నారు . కార్యాలయ కార్యదర్శి సిబ్బంది, పలువురు సన్మానం చేసి అభినందించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎం ఇంద్రసేనారెడ్డి, సూపర్వైజర్ హరికృష్ణ, పాలక వర్గ సభ్యులు మానాల లింగారెడ్డి ,అందె భవిత, రైతు నాయకులు సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కుత్బుద్దీన్ పాష, కల్లెడ గంగాధర్ ,నారాయణ, శేఖర్ రెడ్డి, భరత్, వికాస్, శ్రీకాంత్,వెంకట గిరి ,తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతీదేవి మృతి పట్ల ఎంపీ అరవింద్ సంతాపం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతీదేవి మృతి పట్ల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గురువారం సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మెటుపల్లి పట్టణంలో జ్యోతీదేవి నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఎంపీ అరవింద్ పరామర్శించి, ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జ్యోతీదేవి మృతి కోమిరెడ్డి కుటుంబానికి తీరని లోటు అని ,దివంగత కొమిరెడ్డి రాములు, కొమిరెడ్డి జ్యోతి లు మెట్పల్లి ప్రాంతానికి చేసిన సేవలు గుర్తు చేసారు. వీరి వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కరం, స్థానికి బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వేషధారణ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణం లోని బచ్చన్ స్కూల్లో ముంజాల రఘువీర్ గౌడ్ కుమారుడు యుకెజి చిన్నారి వేదన్ష్ చిల్డ్రన్స్ డే వేడుకల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వేషధారణ ప్రదర్శన ఉండగా గురువారం ఉదయం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో వేదన్ష్ కలిసి తన వేషధారణ గురించి వివరించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిసెంట్ పాఠశాలలో అలరించిన బాలల దినోత్సవ వేడుకలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ పాఠశాలలో గురువారంబాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్లా అయాజ్ పాఠశాల సీఈఓ తహబిలాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా యాజమాన్యం ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ కలిసి పిల్లలకు మిఠాయిలు, స్నాక్సులు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు ఆటలు పాటలు డ్రామాలు ఏకపాత్రాభినయా లు ఉపన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆకర్షణీయమైన నృత్యాలను ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నసీర్ ఇన్చార్జి జాఫర్ మరియు ఉపాధ్యాయులు బైరి రాజా వీరు షరీఫ్, కృష్ణ, నాజీ మ్ ఆలీ పద్మజ రమాదేవి ఫర్హాన, ఫర్జానా అపర్ణ తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. ఆదిత్య అనఘా మల్టీ స్టేట్ క్రెడిట్ కో ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్, కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా చేపట్టారు. సుమారు 60 మందికి పైగా అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు గోదావరిఖని, మంథని బ్రాంచ్‌లో పోస్టింగ్ ఇస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ అసిస్టెంట్ జోనల్ మెనేజర్ రాజేష్ కేదార్, డివిజనల్ మెనేజర్ వైభవ్, టిఎస్‌కెసి కో ఆర్డినేటర్, ప్లేస్మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు, మెంటర్ ఉషారాణి, వైస్ ప్రిన్సిపాల్ సాంబ శివ రావు తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## పాఠశాలకు పోడియం జియో ఫైబర్ అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వర్షకొండ లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొనగా, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. పాఠశాలకు పోడియం జియో ఫైబర్ నేట్ ను వర్షకొండ గ్రామానికి చెందిన పారిపెల్లి గణేష్ అందజేశారు. ఆయనకు తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయుల తరుపున ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ ధన్యవాదములు తెలియజేశారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి, చివరి క్షణం వరకు దేశం కోసం బ్రతికిన భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో కల్వకుంట్ల సుజీత్ రావు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరిపారు, బాల బాలికలందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు ఖుతుబొద్దీన్ పాషా వాకిటి సత్యం రెడ్డి రుత్త నారాయణ అందే మారుతి బాపూజీ కూన రాకేష్ గిరి బైండ్ల శ్రీకాంత్ నాగరాజు దినేష్ శేఖర్ రెడ్డి కట్ట మనోజ్ మోహన్ రెడ్డి జాఫర్ అమ్ముల పవన్ భరత్ ముద్దం ప్రశాంత్ మల్లేష్ యాదవ్ మజ్జు రాజేందర్ నరేందర్ రెడ్డి ప్రతాప్ వాల్గొండ నరసయ్య అన్వర్ తదిరితులు పాల్గొన్నారు

## ట్రైకార్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

**- నిధులను వెంటనే విడుదల చేయాలి**

**- లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి నరేష్ నాయక్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

గిరిజనులకు ఆర్థికంగా రుణాలు ఇచ్చి లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ఏర్పడిన షెడ్యూల్ తెగల ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్)ను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి నరేష్ నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ 2020 నుంచి 2025 రెండు ఆర్థిక సంవత్సరాలలో దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు ఇంకా రాలేదని, ఇప్పుడు రెండేళ్లకు యాక్షన్ ప్లాన్ కూడా ఇంకా ప్రకటించలేదని అన్నారు. దీంతో వేలాది మంది గిరిజనులు నష్టపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. స్వయం ఉపాధి కోసం వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారని, బ్యాంకులు గిరిజనులకు రుణాలు ఇవ్వడంలో వివక్ష చూపిస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత వాటిని క్లియర్ చేసి కొత్త యాక్షన్ ప్లాన్ ప్రకటించాలని, ట్రైకార్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్, రాజు నాయక్, ప్రకాష్ నాయక్, తిరుపతి నాయక్, శేఖర్ తదితరులున్నారు.

# దీపారాధనలో కల్తీ వెలుగులు...భక్తుల విశ్వాసం మాటున దోపిడి

సిరిసిల్ల ప్రభాత వార్త :



దుకాణంలో కొనుగోలు చేస్తున్న నూనెలో నాణ్యత ప్రశ్నార్థకంగా ఉంది నిత్యం పూజల్లో వినియోగించాల్సిన సంప్రదాయ నూనెలను కాకుండా ప్రత్యామాయ మార్గాన్ని వ్యాపారులు ఎంచుకున్నారు. నాసిరకం నూనెను బ్రాండ్ కంపెనీల పేరుతో బాటిల్ లో నింపి భక్తులకు అంటగడుతున్నారు. అందమైన బాటిళ్లలో అందంగా ముద్రించిన స్టిక్కర్లను అంటించి అమ్ముతుంటున్నారు. ప్రధానంగా దీపావళి, కార్తీక మాసం, సంక్రాంతి, మహాశివరాత్రి వంటి పవిత్ర పండుగలకు ఆలయం, ఇంట్లోని పూజ గదిలో దీపం వెలిగించడం పరిపాటి. భక్తుల విశ్వాసాల పైన అవసరాలను ఆసరా చేసుకొని కొందరు వ్యాపారులు కల్తీలకు ఒడిగడుతున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రమైన పట్టణంలో కల్తీ కి అడ్డగా మారింది. ఇక్కడ ఔషధాలు, పప్పులు, వంట నూనెలు పెద్ద ఎత్తున కల్తీ చేసి ప్రజలకు మరియు ఇతర ప్రాంతాలకు అమ్ముతున్నారు. పండగల సీజన్ కావడంతో పూజ నూనెల డిమాండ్ ను సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ కిరణ షాపులు చాలావరకు తాత్కాలిక దుకాణాల ముందు స్టాళ్లను ఏర్పాటు చేసి భక్తులకు విక్రయిస్తున్నారు. జీఎస్టి వ్యాపార అనుమతి లేకుండానే ఆయిల్ పేరుతో దీపారాధన నూనెగా ప్యాకింగ్ చేస్తు అమ్ముతున్నారు. నాసిరకం నూనెతో భక్తులకు టోకరాప్రస్తుతం దీపావళి అయిపోయింది కార్తీక మాసం సీజన్ కావడంతో పూజ నూనె అధిక స్థాయిలో తక్కువ ధరకు ఉత్పత్తి చేసిన వారి దగ్గర నుండి తీసుకువచ్చి తక్కువ గ్రేడ్ లోని నూనె ను నాసిరకం భక్తులకు అమ్ముతున్నారు.

# ఘనంగా జిల్లా గ్రంధాలయ వారోత్సవాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా సరే జ్ఞానమే అధికా రమని, అది గ్రంథాలయాలతోనే సాధ్యమ వుతుం దని అన్నారు. గ్రంథాలయాలను ఉపయోగిం చుకొని పోటీ పరీక్షలు మెట్లను ఎక్కి విజయ తీరాలను చేరుకోవాలని పాఠకులకు, విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. నూతనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయం శాంతి దేవాలయం అని గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన బావి భారత పౌరులు తయారవుతారని తెలిపారు అలాగే సిరిసిల్ల జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు. బాలల దినోత్స వం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ , నాయకులు సంగీతం శ్రీని వాస్ ఎల్లె లక్ష్మీనారాయణ, గ్రంథ పాలకులు బి శంకరయ్య మల్లయ్య, కే శ్రీనివాస్ మాధవి, కవిత, అనిత, సాయిబాబా, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# గ్రూప్ 3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూపు 3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు గురువారం సమీకృత కార్యాలయంలో గ్రూప్ 3 పరీక్షలపై సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ 3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు ఆదేశించారు. పరీక్షకు మొత్తం 7062 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. మహిళలు 3359, పురుషులు 3701, ట్రాజెండర్స్ 02 పరీక్షలు రాయనున్నారని వివరించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుంది కాబట్టి పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని తెలిపారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రానికి నిమిషం ఆలస్యమైన అనుమతి లేదని స్పష్టం చేశారు. సమన్వయంతో పనిచేయాలి అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది మందులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్ లు వేయాలని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఆయా కేంద్రాల్లో పరిశుభ్రత పనులు, తాగు నీటి వసతి కల్పిం చాలని ఆదేశించారు.



సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పరీక్ష కేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి అధికారి, సిబ్బందికి ఐడీ కార్డు ఉంటుందని తెలిపారు. అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్సీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్స్ , జిల్లా అధికారులు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# జగిత్యాల ఆల్ఫోర్స్ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




పిల్లలు సంతోషానికి మూలం అని, వారి ద్వారా కలిగేటువంటి సంతోషం ఎనలేనిదని పాఠశాలల నిర్వాహకులు జాతీయ బాలల దినోత్స వాన్ని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక, శివవీధిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో, కృష్ణానగర్‌లోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో, విద్యానగర్‌లోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బాలల దినోత్సవ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మన భారతదేశంలో బాలల దినోత్స వాన్ని చాలా గొప్పగా ప్రేమ ఆప్యాయతలు విరజిల్లేటట్టుగా నిర్వహించుకుంటారని తెలుపుతూ బాలల ద్వారా లోకంలో సంతోషం వెల్లువిరిస్తుందని చెప్పారు. భారతదేశానికి నెహ్రూ చేసిన సేవలు ఎంతో విశిష్టమైనవని, ప్రపంచం వ్యాప్తంగా ఎనలేని గుర్తింపుని తెచ్చిందని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచిస్తూ తల్లిదండ్రులు సైతం వారి పిల్లల అభిష్టం మేరకు కార్యక్రమాలను నిర్వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ముందుకు సాగాలని కోరారు. వేడుకల్లో భాగంగా పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సా హకాలను అందజేశారు.

**శ్రీసరస్వతి విద్యామందిర్ మన్నెగూడెంలో ఘనంగా పిల్లల దినోత్సవం**

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీసరస్వతి విద్యామందిర్ ఇంగ్లీష్ మీడియంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్స వాన్ని చాలా ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్, ప్రిన్సిపల్ జగన్, పరందామ్‌లు మాట్లాడుతూ రాబోయే ముందు రోజుల్లో పిల్లలు భావిభారత పౌరులు కాబట్టి వారికి ప్రైమరీ నుండే క్రమశిక్షణ నేర్పాలి. దేశం, దేశభక్తి గురించి ఇప్పటి నుంచే తెలియజేయాలి అని అన్నారు. ఉఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు రేఖ, అంజలి, రాజేశ్వరి, కవిత, మౌనిక, వసంత, సుస్మా, కవిత, గౌతమి, సునీత, శంకర్, రాజు పాల్గొ న్నారు.






# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బాలల దినోత్స వం పురస్కరించుకొని గంభీరావుపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో గురువారము స్వయం పరిపాలన దినోత్స వం ఘనంగా జరిగింది. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా తరగతి గదులను బోధించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్స వం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్స వం లో విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించిన తీరును ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తరగతులను పర్యవేక్షించారు.

# ఆలయాన్ని సందర్శించిన దుబ్బాక గురుకుల విద్యార్థులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దర్శిని పథకంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం ఆలయాన్ని సందర్శించారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో అతి ప్రాచీనమై ఎంతో చరిత్ర గల శ్రీ హనుమాన్ ఆలయాన్ని విద్యార్థులు సందర్శించి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. ఆహ్లాదకరమై వాతావరణాన్ని విద్యార్థులు ఆస్వాదించారు. తిరుగు ప్రయాణంలో నర్మాల ఎక్కువ మానేరు ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల వెంట పాఠశాల ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ వేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం పరిష్కరించుకొని గురువారం పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాల దినోత్స వం ఘనంగా జరుపుకున్నారు స్వయం పరిపాలన దినోత్స వం భాగంగా 10వ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తరగతులు బోధించారు అనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని అల్లరించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజు రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారికి సరైన విద్యను అందించడం మనందరి బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హరీష్ కుటుంబానికి చల్మెడ పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త.

మాల ధారణతో శబరికి పాదయాత్రగా వెళ్లిన సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వేములవాడ పట్టణానికి చెందిన వంగపల్లి హరీష్ కుటుంబాన్ని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహా రావు గురువారం పరామర్శించారు. హరీష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కౌన్సెలర్లు గోలి మహేష్, నరాల వేఖర్, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, వాసాల శ్రీనివాస్, ఈర్లపల్లి రాజు, సందీప్, మైలారం రాము తదితరులున్నారు.

# దీపారాధనలో కల్తీ వెలుగులు

- భక్తుల విశ్వాసం మాటున దోపిడి
- అక్రమార్కులు దీపారాధన నూనెను కూడా కల్తీ చేస్తున్నారు



**సిరిసిల్ల ప్రభాతవార్త:** వస్తు దుకాణంలో కొనుగోలు చేస్తున్న నూనెలో నాణ్యత ప్రశ్నార్థకంగా ఉంది నిత్యం పూజల్లో వినియోగించాల్సిన సంప్రదాయ నూనెలను కాకుండా ప్రత్యామాయ మార్గాన్ని వ్యాపారులు ఎంచుకున్నారు. నాసిరకం నూనెను బ్రాండ్ కంపెనీల పేరుతో బాటిల్ లో నింపి భక్తులకు అంటగడుతున్నారు. అందమైన బాటిల్లలో అందంగా ముద్రించిన స్టిక్కర్లను అంటించి అమ్ముతుంటున్నారు. ప్రధానంగా దీపావళి, కార్తీక మాసం, సంక్రాంతి, మహాశివరాత్రి వంటి పవిత్ర పండుగలకు ఆలయం, ఇంట్లోని పూజ గదిలో దీపం వెలిగించడం పరిపాటి. భక్తుల విశ్వాసాల పైన అవసరాలను ఆసరా చేసుకొని కొందరు వ్యాపారులు కల్తీలకు ఒడిగడుతున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రమైన పట్టణంలో కల్తీ కి అడ్డగా మారింది. ఇక్కడ ఔషధాలు, పప్పులు, వంట నూనెలు పెద్ద ఎత్తున కల్తీ చేసి ప్రజలకు మరియు ఇతర ప్రాంతాలకు అమ్ముతున్నారు. పండగల సీజన్ కావడంతో పూజ నూనెల డిమాండ్ ను సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ కిరణ షాపులు చాలావరకు తాత్కాలిక దుకాణాల ముందు స్టాల్లను ఏర్పాటు చేసి భక్తులకు విక్రయిస్తున్నారు. జీఎస్టి వ్యాపార అనుమతి లేకుండానే ఆయిల్ పేరుతో దీపారాధన నూనెగా ప్యాకింగ్ చేస్తు అమ్ముతున్నారు. నాసిరకం నూనెతో భక్తులకు టోకరాప్రస్తుతం దీపావళి అయిపోయింది కార్తీక మాసం సీజన్ కావడంతో పూజ నూనె అధిక స్థాయిలో తక్కువ ధరకు ఉత్పత్తి చేసిన వారి దగ్గర నుండి తీసుకువచ్చి తక్కువ గ్రేడ్ లోని నూనె ను నాసిరకం భక్తులకు అమ్ముతున్నారు.

## నేడే హుస్నాబాద్ నుండి భద్రాచలం బాసరకు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభం

డిపో మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పరిధి, నియోజకవర్గ, పరిసర ప్రాంతాల ప్రజలకు టీఎస్ ఆర్ టీ సీ హుస్నాబాద్ డిపో వారి శుభవార్త. నేటి నుండి శుక్రవారం రోజున హుస్నాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర లోనే ప్రముఖ ప్రసిద్ది గాంచిన బాసర, భద్రాచలం పుణ్యక్షేత్రాలకు వెళ్ళుటకు ప్రయాణీకుల సౌకర్యార్థం రెండు ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు హుస్నాబాద్ డిపో మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత ప్రయాణికులు వినియోగించుకోవాలని వారు కోరారు. ..అలాగే హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు రేపు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు హుస్నాబాద్ డిపో మేనేజర్ సి హెచ్ వెంకటేశ్వర్లు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 7382852772 మొబైల్ నెంబర్ కి కాల్ చేసి ఆర్ టీ సీకి సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వాలని వారు కోరారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కొనుగోలు కేంద్రాలు సందర్శన





**గంభీరావుపేట, ప్రభాతవార్త:** దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. గురువారము గంభీరావుపేట మండలం సముద్రాలలింగపూర్, గోరంటాల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. దళారులు చెప్పే మాయమాటలు నమ్మకుండా రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని సూచించారు. విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎస్పి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్పత్తిలో బొగ్గు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య - ఆర్జీ 2లో బొగ్గు నాణ్యత వారోత్సవాలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలు మాత్రమే ముఖ్యం కాదని, నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు సరఫరా చేయాలని, ఉత్పత్తి చేసిన బొగ్గులో బండలు, షెలు, మట్టి వంటివి లేకుండా తీసి వేయాలని, కంపెనీకి నాణ్యమైన బొగ్గును అందించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలంటే ప్రతి సింగరేణీయుడు తనవంతు కృషి చేయాలని అవసరం ఎంతైనా ఉందని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై క్వాలిటీ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులతో కలిసి బొగ్గు నాణ్యత వారోత్సవాల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నాణ్యమైన బొగ్గును అందిస్తేనే కంపెనీకి లాభాలు వస్తాయని అన్నారు. అదేవిధంగా క్వాలిటీ అనేది మనం రోజు వారి ఆఫీస్‌లో పని కూడా అనునయించుకొని క్వాలిటీ ఆఫ్ వర్క్ అనేది ఇంప్రూవ్‌మెంట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఎఐ ఏరియా అధ్యక్షుడు ఎస్.మధుసూదన్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, రక్షణాధికారి సంతోష్ కుమార్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, డిజిఎంలు ధనుంజయ్, ఎర్రన్న, వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## ఉన్నత విద్య కోసం 25లోగా బాలికలు దరఖాస్తులు సమర్పించాలి

జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వివిధ కారణాల చేత చదువును మానేసినటువంటి బాలికలు మరల ఉన్నత విద్య ప్రారంభించడం కోసం నవంబర్ 25లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమాధికారి పి.వేణుగోపాల రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యను తిరిగి ప్రారంభించాలని అనుకుంటున్న బాలికలు దరఖాస్తుతోపాటు గతంలో చదివిన విద్యార్హత సర్టిఫికేట్స్ తీసి కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను జత చేస్తూ జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో ఈ నెల 25లోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 7382452944, 8106372037 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రికి నలుగురు వైద్యుల నియామకం

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రికి నలుగురు వైద్యులను వైద్య విధాన పరిషత్ ద్వారా నియామకం చేసినట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలిపారు. వేములవాడ 100 పడకల ఆసుపత్రికి ముగ్గురు గైనకాలజిస్టులను, శస్త్ర చికిత్స వైద్యున్ని, స్త్రీ వైద్యురాలిని, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిర్ణయం మేరకు కేటాయించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే వైద్యులను నియమించారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల కోసం ప్రత్యేక వైద్యులు నియామకం అయినందున వేములవాడ ప్రజలు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో స్కానింగ్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. డివిజన్ పరిధిలో చనిపోయిన వారికి వేములవాడ ఏరియా ఆసుపత్రిలోనే పోస్టు మార్టం నిర్వహిస్తామని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగిన తనను సంప్రదించాలని చెప్పారు. వైద్యులను నియమించినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలు దైవానికి ప్రతిరూపాలు

బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త:** పిల్లలు దైవానికి ప్రతిరూపమని, వారిని సన్మార్గంలో నడిపిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బాలల దినోత్సవం వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80 శాతం పిల్లల భవిత ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని సన్మార్గంలో నడిపించాలని సూచించారు. పిల్లలకు సేవ చేయడం భగవంతునికి సేవ చేయడం లాంటిదేనని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను అనుకరిస్తారని, అందువల్ల వారిని తప్పుదోవ పట్టించే పనులు పెద్దలు చేయవద్దని తెలిపారు.. నేర్చుకోవాలనే తపన, అంకితభావం, శ్రద్ధ ఉంటే ఏదైనా సాధించవచ్చని పిల్లలకు సూచించారు. విద్యతోపాటు నిర్దిష్ట లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖలో పనిచేసే అధికారులు ఉద్యోగులకు పిల్లలకు సేవ చేసే అదృష్టం కలిగిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ పిల్లలు మంచి మార్గంలో పయనిస్తే కొంత కాలం ఇబ్బందులు, కష్టాలు, త్యాగం వంటివి ఉంటాయని, వాటిని ఎదుర్కొని ధైర్యంగా ముందుకు వెళితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చెడు మార్గంలో పయనిస్తే తాత్కాలిక సంతోషం మాత్రమే ఉంటుందని, భవిష్యత్తు అంధకారంగా మారుతుందని తెలిపారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ పిల్లలకు సమాజంపై అవగాహన ముఖ్యమని అన్నారు. మత్తు పదార్థాలు, లైంగిక వేధింపుల నుండి పిల్లల్ని కాపాడడం ఉపాధ్యాయుల బాధ్యతగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా చిన్నారుల కోసం రాసి, పాడిన పాటను ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్ ఆవిష్కరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన, చిన్నారుల వేషధారణ, మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి. దత్తత మాసం పోస్టర్ని అధికారులు ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ ఎ.డి నాగార్జున, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, డిసిపిఓ. పర్వీన్ పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు**



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** 16న పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ఈ పర్యటనకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ లో ఇందిరా భవన్ లో జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి పిసిసి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.కరీంనగర్ ముఖ ద్వారామైన శనిగరం నుండి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతామని, పెద్ద ర్యాలీతో ఇందిరా భవన్ కు చేరుకుంటామని తెలిపారు. ఇందిరా భవన్ లో జరిగే సమావేశంలో కుల గణన కుటుంబ సమగ్ర సర్వే, రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ తరఫున తీసుకోవాల్సిన చర్యలపై దేశానిర్దేశం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యూహరచనపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలపై పిసిసి అధ్యక్షుడు దేశానిర్దేశం చేస్తారని అన్నారు.. అలాగే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# భగవతిలో బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రేపటి భరతావనికి పట్టుకొమ్మలు నేటి బాలలే అని,భారత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామనీ స్కూల్ ఛైర్మెన్ రమణారావు తెలిపారు.. ఈ బాలల పండుగను పురస్కరించుకొని,గురువారం కరీంనగర్ భగవతి పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రమణ రావు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ రోజు విద్యార్థులే ఉపాద్యాయులుగా పనిచేయడం జరిగిందన్నారు.. ఉపాద్యాయులే విద్యార్థులుగా మారి అసెంబ్లీని నిర్వహించడం జరిగిందన్నారు.అందులో బాగంగా అనేక రకాలైన విజ్ఞానదాయక అంశాలలో ప్రదర్శలను ఏర్పాటు చేసి అలరించారన్నారు ..విద్యార్థులు ఉపాద్యాయులుగా నటించి ఎంతో చక్కని ప్రతిభతో పాఠ్యాంశాలను భోదించారన్నరు... విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేల విద్యార్థులకు కూడా మానసికోల్లాసాన్ని అందించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. నెహ్రూ కి చిన్నపిల్లలంటే ప్రాణమని, దేశ స్వాతంత్ర్యోద్యమంలో చేసిన కృషిని, అనంతరం దేశ ప్రధానిగా దేశానికి




ఆయన చేసిన కృషిని కొనియాడారు. నేటి పిల్లలే రేపటి పౌరులని వారిలోని అంతర్గంగా నిలిచి ఉన్నటువంటి విద్యాశక్తిని ప్రోత్సహించాలన్నారు..

# మంచి అలవాట్లే భవితకు పునాది

**మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** బాల్యంలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపారు బాలలను ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దాలంటే బాల్యం నుంచే మంచి అలవాట్లతో పాటు వినయం, విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంచి అలవాట్లు అలవడితేనే పెద్దయ్యాక మంచి లక్ష్యాలను సాధించగలుతారన్నారు. బాల్యమే జీవితానికి మూలమని, బాల్యంలో నేర్చుకున్న విలువలు జీవితాంతం మనతో ఉంటాయని ఆయన గుర్తు చేశారు. బాలలకు ఉత్తమ విద్యతోపాటు నైతిక విలువలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి, నైపుణ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పిల్లల్లో పఠనాశక్తిని పెంపొందించాలన్నారు. అంతేకాకుండా ఆటపాటలపై కూడా ఆసక్తిని కూడా పెంచాలన్నారు. బాలబాలికలను సెల్ ఫోన్ల వాడకానికి దూరం చేయాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులపై ఉందన్నారు. వాట్సాప్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు కాస్త దూరంగా ఉంచి పుస్తకాల పఠనం పై ఆసక్తి చూపే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# న్యూ డిజైర్ కారును ఆవిష్కరించిన సుడా చైర్మన్, డిటీసీ

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** రేకుర్తి లోని వరుణ్ మోటార్స్ షో రూం లో మారుతి కంపనీ రూపొందించిన ఆల్ న్యూ డిజైర్ కారు ను డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పురుషోత్తం,స్థానిక కార్పోరేటర్ సుధగోని మాధవి తో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గురువారం ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అధునాతన జెట్ సిరీస్ ఇంజన్ తో భారత దేశపు అత్యంత ఇంధన సమర్థమంతమైన సెడాన్ కార్ గా మిరుమిట్లు గొలిపే న్యూ డిజైర్ కారును స్వంతం చేసుకుంటే ఎన్నో విధాలుగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆరు ఎయిర్ బ్యాగులతో మరియు సన్ రూఫ్ తో ఎకానమీ రేట్లలో లభించడం కస్టమర్లకు లాభదాయకం అని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నవీన్ రెడ్డి,సెల్స్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే తమ కలలు నెరవేర్చుకోవాలని ఉద్దేశంతో భవిష్యత్తులో ఏమవుతారో అలా తయారు చేసినట్లు ఉపాధ్యాయులు చెప్పారు. మండల కేంద్రంలోని శ్రీ రామానుజ పాఠశాలలో కరస్పాండెంట్లు ధర్మయ్య జితేందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.




# కరీంనగర్ వార్త



## పారమితలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్ , ప్రభాత వార్త:** కరీంనగర్ పారమిత విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత పాఠశాలల అధినేత డా: ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డా: ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరమన్నారు..ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవ వేడుకలు జరుపుకుంటారన్నారు.అలాగేభారతదేశంలోనూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, ప్రాచీ, రమణ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్,కవిత, శ్రీకర్,గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పిల్లలు సంతోషానికి మూలమని, వారి ద్వారా కలిగేటువంటి సంతోషం ఎనలేనిదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి అన్నారు..జాతీయ బాలలదినోత్సవాన్ని , పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. నేడు భారతదేశంలో బాలల దినోత్సవాన్ని చాలా గొప్పగా ప్రేమా ఆప్యాయతలు విరజిలేటట్లుగా నిర్వహించుకుంటారని అన్నారు.. బాలల ద్వారా లోకంలో సంతోషం వెల్లువిరుస్తుందని చెప్పారు. బాలల దినోత్సవం పిల్లలకు ఒక గొప్ప పండుగ అని,వారు అనేక రకమైన వినోదాత్మక కార్యక్రమాలు చేస్తారని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో బాలల వికాసానికై సమయం వేచించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు..భారతదేశానికి జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలు ఎంతో విశిష్టమైనవన్నారు.. భారతదేశానికి ప్రపంచం వ్యాప్తంగా ఎనలేని గుర్తింపుని తెచ్చిందని గుర్తు చేస్తు వారి సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచిస్తు తల్లిదండ్రులు సైతం వారి పిల్లల అభిష్టం మేరకు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ముందుకు సాగాలని కోరారు. వేడుకలలో బాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి చాచా నెహ్రూ బాలల నెహ్రూ, పిల్లలం దేవుళ్ళం చల్లని వారే, గుమ్మాడి గుమ్మాడి, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నరేందర్‌రెడ్డి వైపు పట్టభద్రుల చూపు

## ప్రచారంలో దూసుకెళ్తున్న అల్ఫోర్స్ అధినేత..



*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
మార్చి 29తో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డ పదవికాలం ముగుస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికలు మరో ఆరు నెలలు ఉన్నప్పటికి పట్టభద్రుల సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రచాంలో డాక్టర్ నరేందర్‌రెడ్డి తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర స సంస్థలను స్థాపించి, క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్ది, తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ను దక్కించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటి చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగామణ ఉన్న డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పట్ల పట్టభద్రుల ఉపాధ్యాయుల, నిరుద్యోగులు, మోగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. డబ్బులు, ఆస్తులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రావడం లేదని రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా నిలువడానికి సేవకుడుగా పనిచేసేందుకు రాజకీయంలోకి వస్తున్నట్లు తెలిపారు. గత 34 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్టత సేవలు అందించారు. ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే డబ్బులను పట్టభద్రుల అభివృద్ధికి నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడుతానని ఇప్పటికే ప్రకటించారు.

### పట్టభద్రుల ఓటర్ నమోదుపై ప్రత్యేక దృష్టి..

రానున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజమాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డికి అన్ని వర్గాల నుండి మద్దతు లభిస్తుంది. ఇప్పటికే నాలుగు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజమాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఉన్న పట్టభద్రులను నిరుద్యోగులను ఉపాధ్యాయులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలంటూ విస్తృతంగా పర్యటించారు. అన్ని వర్గాల నుండి సానుకూలంగా స్పందన వస్తుంది. ఇప్పటికే ఓటర్ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించారు. తన అనుచరులు టీములుగా విడిపోయి, నాలుగు ఉమ్మడి జిల్లాలను చుట్టేసి ఓటర్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

### ఓటర్ నమోదు కోసం మిస్డ్‌కాల్..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలోల పోటి చేస్తున్న నరేందర్ రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. అటు నిరుద్యోగులను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేస్తూనే, ఇటు ఓటర్ నమోదు కోసం కూడా ప్రత్యేక దృష్టి సారించారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత నరేందర్‌రెడ్డి పట్టు కోసం పవులు కదుపుతున్న తీరు సంచలనంగా మారుతుంది. ఓటర్ నమోదు కోసం ప్రత్యేకంగా 50మందిని నియమించి మిస్ట్‌కాల్ ఇస్తే చాలు ఓటర్‌గా నమోదు చేయించే బాధ్యతలు తీసుకుంటామని ప్రకటించారు. పట్టభద్రులు తమ పేర్లను ఓటర్లుగా నమోదు చేయించుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మిస్డ్‌కాల్ క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకుని, ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ కూడ తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 4లక్షల మందిని ఓటర్లను చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

### నిరుద్యోగులకు స్పెషల్ యాప్..

నరేందర్‌రెడ్డి నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు అప్పుడే నిమగ్నం అయ్యారు. తెలంగాణలో పోటీ పరీక్షలకు ప్రిపేర్
అవుతున్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరిని సుశిక్షుతులుగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ రూపొందించామని ప్రకటించిన ఆలోచన దీపావళి పండుగ రోజున ప్రత్యేకంగా యాప్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తాను ముందుకు సాగుతానని, ఎందో శ్రమించి ఉన్నత చదువులు చదివిన వారికి శాశ్వత మార్గాన్ని చూపించేందుకు బాసటగా నిలుస్తామన్నారు. నిరుద్యోగుల కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజమాబాద్, మెదక్ జిల్లాల్లో స్కిల డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని కూడా హామీ ఇచ్చారు.

### ఉమ్మడి నాలుగు జిల్లాల కేంద్రాలలో ఉచిత కోచింగ్ సెంటర్లు..•

తెలంగాణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఆం ధ్ర ప్రాంతానికి వెళ్లి చదువుకోవడ కోసం పడుతున్న కష్టాలను చూసి కరీంనగర్, ఆదిలాబాద్, నిజమాబద్, మెదక్ ఉమ్మడి జిల్లాల కేంద్రాలలో విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత ఉచితంగా కోచింగ్ సెంటర్లను సైతం ప్రారంభిస్తామన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల అద్యాపకులు, ఉపాధ్యాయులకు సైతం హెల్త్‌కార్డులు వచ్చేలా కృషి చేస్తానని, కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారిస్తానని, ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకువచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### కొండగట్టు జెఎన్టియూ కాలేజీని యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి..

ఉత్తర తెలంగాణకు తలమానికంగా ఉన్న కొండగట్టు జేఎన్టియూను యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతనిధులు గత ప్రభుత్వంలో చాలా సార్లు జేఎన్టియూను విశ్వవిద్యాలయంగా చేయాలని వినతులు సమరి ్పంచారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఆ సమస్యను పరిష్కారిస్తానని అన్నారు.

### పట్టభద్రుల గొంతునవుతా..

ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారించడంలో పట్టభద్రుల గొంతుకనవుతానని నరేందర్‌రెడ్డి వెల్లడించారు. నిరుద్యోగుల అండగా ఉంటానని, పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో మందుంటానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపుతానని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలో నియామకమైన ఉద్యోగులు కోరుకుంటున్న ఒపిఎస్ పథకానికి కార్యచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే దృడసంకల్పంతో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినిపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా అనేక హామీలను అమలుపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూస రవీందర్, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల శశి, డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఏనుగుల కనకయ్య, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్, నాగుల వంశీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



## మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్

### స్కూల్ మహిళా ప్రిన్సిపల్‌పై భర్త దాడి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మిపూర్‌నందు గల మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ స్కూల్ మహిళా ప్రిన్సిపల్‌పై ఆమె భర్త బంధువులు దేహశుద్ది చేశారు. వివరాల్లోకి వెళితే మహిళా ప్రిన్సిపల్ బుధవారం రోజున సెలవులో ఉన్నారు. అయినా పనిచేసే చోటుకు వెళ్లడంతో ఆమె రెండో వివాహం చేసుకునేందుకు సిద్దమవుతున్నట్లు తెలుసుకున్న భర్త బంధువులను వెంటబెట్టుకొని అక్కడికి చేరుకున్నాడు. అందరూ కలిసి ఆమెపై దాడి చేశారు. ఆమె రూంలో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. సదరు మహిళా భర్త బంధువుల బారి నుండి తప్పించుకొని అక్కడి నుండి వెళ్లిపోయింది. వ్యవహారం అంతా పిల్లల ముందు జరగడంతో వారు భయబ్రాంతులకు లోనయ్యారు. బుధవారం రోజున తరగతులుకూడా నిలిపివేయడం జరిగింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన జగిత్యాల బిసి కన్వీనర్ సుష్మిత పూర్తి వివరాలు సేకరించి మొత్తం ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులకు సమగ్ర నివేదిక అందిస్తామని తెలిపారు.

## జాబితాపూర్‌లో అలరించిన బాలల దినోత్సవ వేడుకలు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాద్యాయుడు శేషాచలపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని జవహార్ లాల్‌నెహ్రూ జన్మదినం ఈ ఉత్సవం జరుగుతుందని నెహ్రూకు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

*బుగ్గారం,ప్రభాతవార్త :*
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బీరుసాని గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్, మేన కోడలు భవిత వంశీకృష్ణల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# పెద్దపల్లి జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్**

పెద్దపల్లి ప్రభాతవార్త :
పెద్దపల్లి జిల్లాలో 15 గ్రంథాలయ కార్యాలయాల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే విజయ రమణారావు సాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ గతంలో గ్రంథాలయాల గురించి ఎవరికి తెలియదని ప్రస్తుత తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా గ్రంథాలయాల్లో అందరికీ అందుబాటులో అన్ని పుస్తకాలు ఉండే విధంగా చూస్తానన్నారు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాల నూతన భవన నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు కృషితో ఆరు కోట్ల నిధులు మంజూరి చేశారని



తొందరలోనే భూమి పూజ ప్రమాణ స్వీకారం ఒకేరోజు జరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మధుమేహ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి

**- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**
**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో 2 కె రన్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
మధుమేహ రహిత నగరంగా రామగుండంను తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేద్దామని మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని లక్ష్మీనగర్ రీగల్ షూ మార్ట్ నుంచి నగర పాలక సంస్థ కార్యాలయం వరకు 2కె రన్ నిర్వహించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, వ్యాయామం, క్రమం తప్పని ఔషధ సేవనం ద్వారా మధుమేహాన్ని నియంత్రించ చవచ్చని అన్నారు. ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ నగరాన్ని మాదక ద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దడానికి పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని, మత్తు పదార్థాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మల్లికార్జున్, బంక రామస్వామి, చంద్రమౌళి, రాజేందర్, వీరేశం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం శాఖ అధ్యక్షులు క్యాస శ్రీనివాస్ తదితరులున్నారు.

## గాయత్రి లో ఘనంగా బాలల దినోత్సవం

పెద్దపల్లి టౌన్ ప్రభాత వార్త :



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు నెహ్రూ, అంబేద్కర్, స్వామి వివేకానంద, భగత్ సింగ్, రాణి రుద్రమదేవి, వేంకటేశ్వర స్వామి, రైతు, పైలెట్, పోలీస్, ఆర్మీ, స్పైడర్ మ్యాన్ తదితర వేష ధారణలో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పిల్లలు ఎంతో ఇష్టపడే చాచా నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటా రని, నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలంతా మంచి క్రమ శిక్షణతో , చదువుకొని సమాజానికి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా ఎదగాలని అన్నారు. ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ పరామర్శ

ప్రభాత వార్త, ఎలిగేడు :



పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మామగారైన పర్వతనేని రమణారావు మృతి చెందడంతో గురువారం ఎలిగేడు మండలం శివపల్లె లోని ఎమ్మెల్యే స్వగృహములో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్థానిక సత్యసాయి సేవా మందిర్‌లో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ 2 జిఎం వెంకటయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లా డుతూ శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ముందుగా చికిత్సకు వచ్చినటువంటి రోగులకు బిపి పరీక్షలు నిర్వహించి రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు ప్రభాకర్ వైద్య పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా తీసుకెళ్లి ఆపరేషన్స్ నిర్వహించిన అనంతరం తిరిగి వారి ఇండ్లలో దించడానికి సన్నాహాలు చేసినట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 ఎస్ఓటూజీఎం రాములు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సత్యసాయి సేవా సమితి కో ఆర్డినేటర్ నూక రమేష్, జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా సేవాదళ్ కో ఆర్డినేటర్ హనుమంత రావు, జిల్లా మహిళా సమన్వయ కర్త ఇందిరా కుమారి, సాన రామకృష్ణా రెడ్డి, లింగమూర్తి, అనంతుల రాజు, కంటేవాడ బుగ్గాజి, కె.కృష్ణయ్య, అనంత రాములు, సేవా దళ్ సభ్యులున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన పోలీసులు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి స్టేషన్ పరిధిలో గల పెద్దపూర్ గ్రామానికి చెందిన మామిడిపల్లి చంద్రశేఖర్ అనే వ్యక్తి యొక్క ఫోన్ పోగొట్టు కోవడం తో జూలపల్లి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి గురువారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేశారు. ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగత నానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఈ అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది ఈ కార్యక్రమంలో ఎ ఎస్ఐ రామచందర్, పోలీస్ కానిస్టేబుల్ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఆలరించిన బాలల దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని గోదావరిఖని కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలు ఆలరించాయి. ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు, చిన్న పిల్లలకు ఫ్యాషన్ షో కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, మంచి పౌరులుగా ఎదిగి దేశ సేవలో పాల్గొనాలని, మంచి సమాజాన్ని నిర్మించాలని అన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు


సుల్తానాబాద్ ప్రభాతవార్త :



71 వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో ని పి ఏ సి యస్ కార్యాలయంలో సహకార జెండాను ఎగుర వేసి వారోత్సవాలను సొసైటీ అధ్యక్షుడు శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారోత్స వాసలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంఘ డైరెక్టర్స్ కూకట్ల ఓదెలు, గెల్లు పద్మ, సురేష్ రెడ్డి, పోచమ్మ, సుగుణకర్, లచ్చయ్య, కమలమ్మ, రాజయ్య, గోపాల్, గణేష్ సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన దేవునిపల్లి లక్ష్మి నరసింహస్వామి

పాలకుర్తి ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందరి ఆరాధ్య దైవమైన దేవునిపల్లి లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం జరగనున్నాయి. మధ్యాహ్నం జరిగే స్వామి వారి కళ్యాణ వేడుకలకు స్వామి వారు అమ్మవారితో కలిసి అందంగా ముస్తాబయ్యా రు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు శుక్రవారం జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాజరు కానున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. ఇటీవలనే పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ బసంత నగర్ ఎస్సై ఆర్ స్వామి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అన్ని చర్యలు చేపట్టారు. ఈనెల ఇరువైన జరగనున్న స్వామి వారి రథోత్సవం తో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. మరోవైపు ఆలయ కమిటీ సభ్యులు సదయ్య, మాజీ ఉపసర్పంచ్ తలారి స్వప్న సాగర్ ఇతర కమిటీ సభ్యులు సంతోష్ తదితరులు జాతర ఏర్పాట్లలో ఉన్నారు.

## విద్యుత్ వినియోగం ప్రమాదాల పట్ల రైతులకు అవగాహన

మల్యాల/ప్రభాతవార్త



రైతులు విద్యుత్ వ్యవసాయ బావుల వద్ద ఐ ఎస్ ఐ నాణ్యత కలిగిన మోటార్ల ను అదే విధంగా కెపాసిటర్లను అమర్చుకోవాలని తద్వారా నాణ్యమైన విద్యుత్ పొందుటకు అవకాశం ఉంటుందని మల్యాల విద్యుత్ ఏడి ఈ రంగు మహేందర్ అన్నారు, గురువారం మండలంలోని తక్కలపల్లి లో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రైతులు విద్యుత్ వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని అంతేకాకుండా ప్రమాదాల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు, విద్యుత్ సంబంధించిన సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 డయల్ చేయాలని కోరారు, కార్యక్రమంలో మల్యాల విద్యుత్ ఏఈ దయానంద్ తోపాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాల్లో బాలల దినోత్సవం

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలం లోని మల్యాల ,ముత్యంపేట, తక్కలపల్లి తదితర గ్రామాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులు ఉపాధ్యాయుల వేషాధారణ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తాళ్లశోభారాణి, కటకం రజిత పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జగిత్యాల డిఎస్పి రఘు చందర్ మల్యాల సిఐ నీలం రవి ఎస్ఐ నరేష్ కుమార్ లు స్థానిక తహసిల్దార్ మునీందర్ తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం లారీలలో తరలింపులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారు పేర్కొన్నారు,

## తాటిపల్లి గురుకులంలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



**మల్యాలప్రభాతవార్త** మల్యాల మండలం తాటిపల్లిలోని బాలికల గురుకుల కళాశాలలో గురువారం చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం పాఠశాల చెందిన విద్యార్థులు టీచ ర్ లు గా మారి సెల్ఫ్ గవర్ననెన్స్ తోపాటు పలు ప్రత్యేక సంస్కృతి కార్య క్రమాలు నిర్వహించారు, పాఠశాల చెందిన ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ గణితంలో టాపర్స్ విద్యార్థులకు పెన్నులను బహుకరించారు, కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తక్కలపల్లి విండో అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రశేఖర్

మల్యాల/ప్రభాతవార్త



మండలంలోని తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్ గా తొట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సహకార ఎన్నికల అసిస్టెంట్ రిజిస్టార్ ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు, చైర్మన్ మధుకర్ రెడ్డి మృతి చెందడంతో ఖాళీగా ఉన్న చైర్మన్ స్థానంలో ఉపాధ్యక్షురాలు ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించగా, సహకార రాష్ట్ర ఎన్నికల కమిషన్ తాజాగా ఇచ్చిన ఆదేశాల మేరకు చైర్మన్ పదవి ఎన్నిక గురువారం నిర్వహించారు, ఈ సందర్భంగా డైరెక్టర్ తొట్ల చంద్రశేఖర్ మాత్రమే చైర్మన్ పదవికి నామినేషన్ వేయగా, చైర్మన్ గా ఏకగ్రీవంగా చంద్రశేఖర్ ఎన్నికనట్లు ఎన్నికల అధికారి మల్లేశం ప్రకటించారు, కాగా సింగిల్ విండో పాలకవర్గం పదవీకాలం వచ్చే ఫిబ్రవరి నాటికి ముగియనుంది, ఇదిలా ఉండగా చైర్మన్ గా చంద్రశేఖర్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, రామలింగారెడ్డి, మేక లక్ష్మణ్, నక్క అనిల్, శనిగరపు తిరుపతి, సాగర్, జగదీశ్వర్, తదితరులు అభినందించారు

## డైరెక్టర్లను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకుడు

వీణవంక, ప్రభాత వార్త:



జమ్మికుంట నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లుగా వీణవంక మండలం నుండి నియమితులైన వీణవంక మండల కేంద్రానికి చెందిన మాదాసు సునీల్, వల్భాపూర్ గ్రామానికి చెందిన కామెడి శ్రీపతి రెడ్డి, ఎలబాక గ్రామానికి చెందిన నల్లగోని సతీష్, ఘన్ముకుల గ్రామానికి చెందిన మహమ్మద్ రషీద్ లను గురువారం అతిధి బిల్డర్ మండల కాంగ్రెస్ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి వారిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండల్ రెడ్డి, నాయకులు పొతరవేన సతీష్, నల్లగోని వీరయ్య, మిర్యాల సమ్మిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, రాజ్ గోపాల్, గట్టయ్య, అందె కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## షాట్ పుట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి స్వర్ణ పతకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఇటీవల కరీంనగర్ లో ని శాతవాహన యూనివర్సిటి స్థాయి క్రీడోత్సవాల్లో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఆడబాల రాజీ అనే విద్యార్థినికి షాట్ పుట్ లో స్వర్ణ పతకం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి తెలిపారు. గురువారం కళాశాలలో స్వర్ణ పతకం సాధించిన రాజీని ఘనంగా సన్మానించారు. బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న రాజీని త్వరలో జరగబోయే జాతీయ స్థాయి విశ్వవిద్యాలయ క్రీడల పోటీలకు ఆమెను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సమన్వయకర్త మంగమ్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లారెడ్డి, అకాడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, సమన్వయకర్త, ఐక్యుఏసి డాక్టర్ రేణుక, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ వి. స్వరూప రాణి, డాక్టర్ సుమలత, డాక్టర్ సరళ ఝాన్సీ రాణి, రమ, పల్లవి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:




మండలపరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మొదటి ప్రధాని భారత రత్న స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలు వేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం స్వీట్లను పంపిణి చేశారు. వారి హయంలోనే భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలకు రూపకల్పన చేయడంతో పాటు అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు నిజానపురం చందు, జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, వల్లాల క్రిష్ణహరి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగాల సుధాకర్, మావురపు రాములు, మునిగాల చందు, మచ్చ రమేష్, దూస కైలసపతి, గుంటి ఎల్లయ్య, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, పాలూరి ప్రసాద్, గంగరాజు,అజయ్‌బాబు, యామ తిరుపతి, టోని, శ్రీకాంత్, సురేష్, కొట్టె చంద్రయ్య, తిరుపతి, చిల్ల శంకర్, ఎస్‌కె మస్తాన్, జహంగీర్, ఎండి రజాక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, వీణాధరి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాల, శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, గీతా విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాల, సెయింట్ మధర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాల, లిటిల్ ఐలాండ్ హైస్కూల్, ఎక్స్‌లెంట్ హై స్కూల్, గీర్వాణి విద్యాలయం, ఆర్నకొండలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి, కరస్పాండెంట్లు తిప్పర్తి శ్రీనివాస్, కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, నాగోతు వినోద్‌కుమార్, కడారి రవికుమార్, కునమల్ల దేవానంద్, కొండగంగయ్య, తమ్మడి కనకరాజు, కుర్మచలం రత్నాకర్, మేడి శంబయ్య,పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండలం కొండపాక మండల పరిషత్ పాఠశాలలలో అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ముదుగంటి రాజేందర్ రెడ్డి తండ్రి జలపతి రెడ్డి జ్ఞాపకార్థం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రతిరోజు విద్యార్థులకు ఇచ్చేందుకు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి సుద్దాల శోభ రాణి హజరై ప్రారంభించి విద్యార్థులకు పాలు, బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాదండి సదయ్య, నాగిరెడ్డి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

కొనరావుపేట, ప్రభాతవార్త.



జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఈ దశలో మనం పయనించే మార్గమే మన భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందనని జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ అన్నారు. యాంటి డ్రగ్స్ క్లబ్స్ లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు కొనరావుపేట మండలంలో జరిగిన కార్యక్రమంలో గురువారం బహుమతులు ప్రదానం చేసి, విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్పీ అఖిల్ మహాజన్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయవద్దని, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ, ధృడసంకల్పం, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. వేధింపుల నుంచి బయట పడాలంటే మహిళలు, విద్యార్థినీలు ధైర్యంగా ముందుకు వెళ్లడమే మార్గమని, పోకిరీల పట్ల జాగ్రత్త ఉంటూ, ధైర్యంగా ఎదుర్కోవాలని, ఏదైనా ఆపద ఎదురుతే వెంటనే షీ టీమ్ నెంబర్ 8712656425కి ఫిర్యాదు చేయాలని, తక్షణ స్పందన లభిస్తుందని అన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్‌లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాలోల మఫ్టీలో నిరంతరం నిఘా ఉంచడం జరుగుతుందని, పోకిరీల ఆగడాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు వీలైనంత దూరంగా ఉండాలని అన్నారు. అపరచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించవద్దని అన్నారు. మత్తుతో జీవితం చిత్తవుతుందని, ప్రతీ ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని, మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# వేములవాడ వార్త

## ఘనంగా ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకల్లో ఉపాధ్యాయినిలు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయినిలు గురువారం దీపాలు వెలిగించి ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినిలు పాఠశాల ఆవరణలోని తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ కార్తిక మాసంలో ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో పౌర్ణమి రోజు పూజలు నిర్వహిస్తారని దానిని ఉద్దేశించి పాఠశా లఉపాధ్యాయినిలు పాఠశాల ఆవరణలోని తులసి చెట్టును పూలతో అలంకరించి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయి నిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేములవాడ లో నాలుగు రోజుల పాటు కటింగ్ షాపులు బంద్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని నాలుగు రోజుల పాటు కటింగ్ షాపులను మూసివేసినట్లు నాయి బ్రాహ్మణ కులస్థులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణంలో మంగళి కులానికి చెందిన వ్యక్తి కాకుండా వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజుల పాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్థులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్థులకు న్యాయం చేయాలన్నారు. నాయి బ్రాహ్మణ అధ్యక్షులు గడ్డం నవీన్, ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్, ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృత అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం



తిరుపతి, గంగరాజు, కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్, గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగడిపల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్, వెల్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కోత్వాల్ శ్రీనివాస్ తండ్రి, పట్టణానికి చెందిన నాయకులు పీర్ మహ్మద్, సీనియర్ పాత్రికేయులు రఫిక్ ల సోదరి, పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కలీం పాషా తల్లి ఇటీవల మృతి చెందారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని సంతాపాన్ని తెలిపారు. వారి వెంట కౌన్సిలర్లు గోలి మహేష్, నరాల శేఖర్, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, ఈర్లపల్లి రాజు, వాసాల శ్రీనివాస్, మైలారం రాము, ఎండి. అసద్ తదితరులు ఉన్నారు.

## చేతి రాత మారుస్తుంది... విద్యార్థుల తలరాత

కొనరావుపేట, ప్రభాతవార్త.



మంచి చేతి రాత ఉన్న విద్యార్థుల తలరాతను చేతి రాత మారుస్తుందని మండల విద్యాధికారి మురళీ అన్నారు. కొనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చేతి రాతల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే చేతి రాతను మెరుగు పరుచుకోవాలని, అప్పుడే పరీక్షల్లో మరిన్ని మార్కులు సాధించవచ్చని అన్నారు. జీవితంలో విద్యార్థి దశ కీలకమని, బంగారు భవిష్యత్‌కు విద్యార్థులు బాటలు వేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయురాలు సునీత, సంధ్యారాణి, కరుణ ఉన్నారు.

## మార్గదర్శి విద్యానికేతన్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

కొనరావుపేట, ప్రభాతవార్త.



దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని స్థానిక మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌గా సుశాంత్ రెడ్డి, పిఈటిగా రిశ్విత్, విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి, ప్రిన్సిపాల్ వాసం సునీత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యత గల విత్తనాలతోనే అధిక దిగుబడి

ధర్మపురి, ప్రభాతవార్త :

రైతులు వ్యవసాయ సాగులో నాణ్యత గల విత్తనాలను వినియోగించుకోవాలని దాంతో అధిక దిగుబడి లభిస్తుందని జీనెక్స్ సీడ్స్ కంపెనీ నిర్వాహకులు రైతులకు సూచించారు. ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో భూక్యా శ్రీనివాస్ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో ఆయా గ్రామానికి చెందిన రైతులకు చిట్టి పొట్టి సన్నరకం చెందిన సీడ్స్‌పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. చిట్టి పొట్టి తన రకం సీడ్స్‌తో తక్కువ ఎత్తులో పెరగడంతో రోగాలకు తట్టుకొని వర్షాలకు కింద పడకుండా ఉంటుందని వివరించారు. అలాగే అధిక దిగుబడి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన బాద్యులు రాజశేఖర్, కరుణాకర్, శివకుమార్, శివ, పెర్టిలైజర్ నిర్వాహకుడు శ్రవణ్‌కుమార్, రైతుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:




రుద్రంగి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వయం పరిపాలన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడం పలువురిని ఆకట్టుకుంది. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించిన అనంతరం ఎంపీడీఓ నటరాజ్, కార్యదర్శి రాందాస్ కలిసి గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని పలు సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటారన్నారు. బాల్యం నుండే కష్టపడి చదివితే పెద్దయ్యాకా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అంజలి, ప్రిన్సిపాల్ హరినాథ్జ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తిలో సహకార సంఘ వారోత్సవాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆవరణలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఈవో శ్రీవర్ధన్, వైస్ చైర్మ న్ పుల్కం మోహన్, డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు గుణపాఠం చెప్పిన పుట్ట మధు వక్రబుద్ధి మారటం లేదు

**రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ**

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త.



మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గ ప్రజలు పుట్ట మధూకంకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పినప్పటికీ ఆయన వక్రబుద్ధి మారటం లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ విమర్శించారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కింద భూములు కోల్పోతున్న రైతులకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4 లక్షల రూపాయలు పరిహారం చెల్లించేందుకు ఖరారు చేశారని, అయితే అప్పుడు పుట్ట మధూకర్ జడ్పి చైర్మన్‌గా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. అదే సమయంలో రైతులకు ఎకరానికి 25లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని అప్పటి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రధాని నరేంద్ర మోడీ, అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో నేషనల్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 20లక్షల 13వేల రూపాయల చొప్పున ఖరారు చేసి పరిహారం చెల్లించడం మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన రైతులకు కనీసం 2 నుంచి 4లక్షల చొప్పున ఎకరానికి చెల్లించలేదని, అప్పుడు మాట్లాడని పుట్ట మధూకర్ ఇప్పుడు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ఎల్లప్పుడూ రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, సీనియర్ నాయకులు కాశిపల్లె మోహన్ రెడ్డి, నాయకులు దుండె రాజేందర్, కోల విజయ్ గౌడ్, తాటిపాముల శంకర్, బుచ్చం రావు, చారి, రామన్న, ఇనుముల ప్రదీప్, ఎడవెన సంపత్ తదితరులున్నారు.

## కుల గణన సర్వేలో విశ్వ బ్రాహ్మణులను కులంగా గుర్తించకపోవడం అన్యాయం

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సమగ్ర సర్వేలో ఫార్మెట్‌లో విశ్వ బ్రాహ్మణ కులాన్ని వృత్తి కులంగా పొందుపరచకపోవడం అన్యాయమని ముత్తారం మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ నాయకుడు మడుపోజు వెంకట్రాజం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి బిల్ లో ఉన్న విశ్వబ్రాహ్మణ కులాన్ని సామాజిక కోణంలో తక్కువ సంఖ్యగా చూపుతూ ప్రభుత్వాలు, పాలకులు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేవలం కొన్ని బిసి కులాలను మాత్రమే వృత్తి కులాలుగా నిర్ధారిస్తూ సమగ్ర కుల సర్వే ఫార్మెట్ బుక్లెట్‌లో ముద్రించడం సరైంది కాదని అన్నారు. సరైన సంఖ్యలో విశ్వబ్రాహ్మణ అని నిర్ధారణ కాకపోతే దానికి ప్రభుత్వంలో ఉన్న అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని, భవిష్యత్‌లో విశ్వబ్రాహ్మణ కులాన్ని ఇదేవిధంగా గుర్తించకుండా అన్యాయం చేయడానికి చూస్తే సహించబోయేది లేదని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

కోనరావుపేట, ప్రభాతవార్త.



కోనరావుపేట మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు గురువారం పరామర్శించారు. మండలంలోని శివంగలపల్లిలో సింగల్ విండో డైరెక్టర్ ఉప్పుల బాల్ రెడ్డి, కొండాపూర్‌లో తీగల నర్సయ్య గౌడ్, నిమ్మపల్లిలో పాస్టర్ సొమ్మయ్య, పాత్రికేయులు కరుణాకర్, నరేష్ తల్లి దువ్వల దేవవ్వ, మాట్ల మల్లయ్య మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్‌లు బండ నర్సయ్య, సంకినేని రామోహన్ రావు, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కదిరి శ్రీనివాస్, నాయకులు ప్రతాప్ రెడ్డి, రవి, మోహన్, శివతేజ రావు తదితరులున్నారు.

## 20న వేములవాడకు సిఎం రేవంత్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 20న వేములవాడలో పర్యటించనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. దర్శన అనంతరం ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధిపై అడుగులు పడే అవకాశాలున్నాయని సమాచారం. సిఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై రేపు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్లలో జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించనున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో దేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. మధ్యాహ్న భోజనం, ఆరోగ్యం, హాస్టల్స్, ఉచిత యూనిఫారం, ఉచిత పుస్తకాలు, ఉచిత బస్సు సౌకర్యం లాంటి అంశాలను వివరించారు. అలాగే షీ టీంలు భరోసా, 1098 హెల్ప్ లైన్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాల గురించి, బాలల హక్కులు, రక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీచైర్మన్ అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిడిపిఓ సౌందర్య, ఉమెన్ ఎంపవర్మెంట్ కో ఆర్డినేటర్ రోజా, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ శ్రీనివాస్, లక్ష్మన్, చైల్డ్ హెల్ప్‌లైన్ పరమేశ్వర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలతో తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా సబ్జెక్ట్‌ల వారిగా వారి పాత్ర నిర్వహించడంతో విద్యార్థులకు స్వీయ అనుభవం స్వయంగా తెలుస్తుందని అన్నారు. సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఎంను కలిసిన సిఎంఓఎఐ ప్రతినిధులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎంగా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటయ్యను సిఎంఓఎఐ ఆర్జీ 2 ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎంకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. సిఎంఓఎఐ ఆర్జీ 2 అధ్యక్షులు ఎస్.మధుసూదన్ ఈ సందర్భంగా జిఎంకు కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. ప్రతినిధులు చంద్రశేఖర్, పాల నరేష్, జనార్ధన్, సంజీవ్ కుమార్, సుగుణాకర్, రామకృష్ణ, నితిన్ కుమార్ తదితరులున్నారు.

# మంథని వార్త



## నేడు కోదండ రామాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం

రామగిరి ప్రభాతవార్త :

సెంటినరీకాలనీ లోని శ్రీ కోదండ రామాలయం మరియు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణు మనోహర చార్యులు, శ్యామ్ సుందరాచార్యులు ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రోజున ఉదయం 8 గంటల నుండి సామూహిక సత్యనారాయణ వ్రతం మరియు ఉసిరి వనంలో సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.పరిసర ప్రాంత ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ చైర్మన్ వనం రామచంద్ర రావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకట్ రమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్, ఉపాధ్యక్షులు కాటం సత్యం, తిప్పర్తి రవీందర్ రెడ్డి, కోరుకొప్పుల తులసిరాం కోరారు.

## నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం

-జి.ఎం ఆర్.జి3

రామగిరి ప్రభాతవార్త :



వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 14 నుండి 20వతేది వరకు నిర్వహిస్తున్న బొగ్గు నాణ్యతా వారోత్సవాలను జిఎం కార్యాలయం నందు గురువారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి సింగరేణి సంస్థ ఉద్యోగులందరికీ అవగాహన కల్పించడం కోసం ముద్రించిన గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు. తదుపరి ఉద్యోగులందరం కలిసికట్టుగా బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని, తద్వారా సంస్థ, తెలంగాణ రాష్ట్ర, దేశపురోభివృద్ధికి ఇతోధికంగా పాటుపడతామని అందుకు కంకణ బద్ధులమవుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిఎం నామాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీని వాసులు, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, నాణ్యత విభాగాధిపతి బి.వి.సత్యనారాయణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగపతి గుర్రం శ్రీహరి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిఎం కమిటీ మెంబర్ రామారావుకు సన్మానం

రామగిరి ప్రభాతవార్త :

రామగుండం ఆర్జీ 3 ఏపీఏ ఏరియా జిఎం కమిటీ మెంబర్ గా ఇటీవలే నియమితులైన ఐఎన్టియు సి నాయకుడు ఓసిపి 2 సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎల్లంకి రామారావు ను తోటి కార్మికులు పన్నూరు విన్నీ బ్యాంకెట్ హాల్ లో పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పుట్ట రాజయ్య, సారం చంద్రశేఖర్, కన్నోజు శ్రీధర్, నడిపెల్లి ప్రదీప్ రావు, ఆది శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్, రాజేందర్ సింగ్ ఠాకూర్, తాటి సదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణం

**-పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి కళ్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతులు వనజ శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా ఆల యకమిటీ చైర్మన్ కొమురె మంజుల శంకర్ దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ప్రధానార్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తుల విగ్రహాలను ఉంచి వారికి మంగళస్నానాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 5గంటల 05 నిమిషాలకు అశ్విని నక్షత్ర యుక్త గోధూళికా సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం కన్ను లపండుగగా జరిగింది. రెండు గంటల పాటు కళ్యాణం వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవంను కనులారా తిలకించి పరవశించిపోయారు. వచ్చిన భక్తులు స్వామివారికి కట్న కానుకలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వగ్రామంలో మా ఇంటి ఇలవేలపైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం లో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రభుత్వ విప్ గా మొట్టమొదటిసారిగా స్వామివారి సేవలో పాల్గొనడం ఈ ప్రాంత ప్రజల ఇచ్చిన అవకాశం అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కృప కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ దేవదేవుని వేడుకున్నానన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఇంటింటి సర్వేలో ఎంపీడీవో

ఓదెల ప్రభాత వార్త



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో జీ తిరుపతి తెలిపారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించి ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటింటి కుటుంబ సర్వేనులో ప్రతి కుటుంబం వివరాలను పూర్తిగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా వివరాలు సేకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కుటుంబ నిర్వహిస్తున్న అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి వారితో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## సింగరేణి ఆర్జీ 2 జిఎంను కలిసిన పర్సనల్ డిపార్ట్‌మెంట్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటయ్యను పర్సనల్ విభాగం ఉద్యోగులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ జిఎంకు సిబ్బందిని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం వేణుగోపాల్, డిపార్ట్‌మెంట్స్ పర్సనల్ విభాగం ఉద్యోగులు శివ శంకర్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మౌనిక, దేవ రెడ్డి, సురేష్, సమత తదితరులున్నారు.

## ఎలిగేడు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ఎలిగేడు



నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా బాల బాలికలు ఉపాధ్యాయుల వేష ధారణతో సెల్ఫ్ గవర్నెన్స్ డే జరుపుకున్నారు విద్యార్థిని విద్యార్థులు క్లాస్ రూమ్ లోకి వెళ్లి పాటలు బోధించడంతో కాంప్లెక్స్ హెచ్ఎం గండ్ర దేవేందర్ రావు ఉపాధ్యాయులు బాల బాలికలను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఏఎస్ఐ ని సన్మానించిన నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి ఏఎస్ఐ స్వామి ని నాయి బ్రాహ్మణ సంఘం పెద్దపల్లి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రాయమల్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదర్శవంతమైన సేవలు అందించాలన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా గ్రంథాలయ సంస్థ జగిత్యాలలో బొమ్మన గౌతంరెడ్డి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,పర్సన్ ఇంచార్జీ జిల్లా గ్రంథాలయ సంస్థ జగిత్యాల,ఏ.సరిత కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ జగిత్యాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవములను గురువారం ఒకటో టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలు ప్రారంభించారు. బోయినిపల్లి ఆనంద్‌రావు పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమునకు జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా ఉద్యోగుల అధ్యక్షులు నునావత్ భీంరాజ్ ,జిల్లా కేంద్ర గ్రంథాలయ గ్రంథ పాలకురాలు బి.శంకుతల,కార్యాలయ ఇంచార్జ్ బి.కవిత,అదే విధంగా నిర్వహించిన చిత్రలేఖనం,మ్యూజికల్ చైర్ ప్రోగ్రాంకు న్యాయ నిర్దేతలుగా వ్యవహరించిన వి.జమునారాణి,ఎం.సరోజన,ఎ.అనిత,సిహెచ్ చందన,జితరంగణి, గ్రంథాలయ సిబ్బంది ఎల్.అనిల్,డి.రాజు,విజయ ఎస్.కృష్ణ,స్వామి వివిధ పాఠశాలల ఉపాద్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాఠకులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పాత్రికేయులకు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

## సర్వేలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రశ్నలను తొలగించాలి

**- డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కుల గణన సర్వే సేకరణకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు కలిగే ప్రశ్నలను తక్షణమే తొలగించాలని డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లో జరుగుతున్న సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వేలో భాగంగా సేకరిస్తున్న సమాచారంలో వ్యక్తిగత గోపత్యకు భంగం కలిగే అవకాశం ఉందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దీనిపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుల గణన సర్వే మంచిదే అయినప్పటికీ కేవలం అందుకు

## ఘనంగా బాలల దినోత్సవం, యంగ్ అరేటర్స్ డే

ఓదెల ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి పద్మ మాట్లాడుతూ నవభారత నిర్మాత పండిత జవహర్ లాల్ నెహ్రూ కు బాలలంటే చాలా ఇష్టం. నేటి బాలలే రేపటి జాతి నిర్మాతలు అని అనేవారు జవహర్ లాల్ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. డిస్కవరీ ఆఫ్ ఇండియా అతని యొక్క ముఖ్యమైన గ్రంథం. అదేవిధంగా యంగ్ అరేటర్స్ క్లబ్ వారిచే స్కిట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆంగ్లంలో నిర్వహించారు అనంతరం గత సంవత్సరం నుండి పాఠశాలలో జరిగే విద్యా కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు ఐ ఎఫ్ బి ద్వారా వీడియోలు చూపించారు తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యా కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపినారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ టీచర్ బి శోభారాణి ని జానీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

**-బోనస్ పై స్పష్టత కోరిన యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి**

పాలకుర్తి ప్రభాతవార్త:



కేశోరం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మికులు గురువారం బోనస్ విషయంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం జనరల్ షిఫ్ట్ కు హాజరైన కార్మికులంతా యధావిధిగా తమ డ్యూటీలకు హాజరు అవ్వకుండా కంపెనీ మెయిన్ గేట్ ముందు యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ నాయకత్వంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దీపావళి బోనస్ విషయంలో యాజమాన్యం ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం పట్ల వారు తమ నిరసన గలాన్ని వినిపించారు. యూనియన్ అధ్యక్షుడు కౌశిక్ గారి నాయకత్వంలో కార్మికులంతా కంపెనీ ముందు హాజరై యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి బోనస్ విషయంలో జరుగుతున్న జాప్యంపై విచారణ వ్యక్తం చేశారు .కంపెనీ అధికారులు బోనస్ విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో కంపెనీ ప్లాంటేడ్ మందల శ్రీనివాస్ రెడ్డి హెచ్‌ఆర్ అధికారి కర్నేకంటి సదానందం సంఘటన స్థలానికి చేరుకొని కౌశిక్ హరితో చర్చించారు. పర్మిట్ యూనియన్ కు సంబంధించిన చర్చలు జరుగుతున్నందున రెండు రోజుల అనంతరం స్పష్టత ఇస్తామని ప్లాంటెడ్ శ్రీనివాస్ రెడ్డి కౌశిక హరి కి హామీ ఇచ్చారు. పర్మనె గుర్తింపు సంఘంకార్మికుల బోనస్ కొలిక్కి వచ్చిన అనంతరం కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన బోనస్ విషయంలో చర్చించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కౌశిక్ హరి మరింత జాప్యం చేయకుండా సమస్యను పరిష్కరించాలని ఆయన ప్లాంట్ హెడ్ ను కోరారు. ప్లాంటెడ్ హామీతో కార్మికులు తమ నిరసన విరమించి యధావిధిగా విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పేరుమాండ్ల రమేష్, బత్తిని సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇంటింటి సమగ్ర సర్వే

ప్రభాతవార్త ఎలిగేడు



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే గురువారం అన్ని గ్రామాల్లో 501 ఇళ్లను సర్వే చేసి వివరాలు నమోదు చేసినట్లు ఎంపీడీవో భాస్కర్ రావు తెలిపారు ముప్పిరి తోట మల్లయ్య పల్లి గ్రామాల్లో సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎనిమినేటర్స్ ప్రజలు పాల్గొన్నారు

# 71వ అఖిల భారత సహకార వారోత్సవాల నిర్వహణ

**- విజయవంతంగా సహకార వారోత్సవాలను నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 14 నుంచి 20 వరకు 71వ అఖిల భారత సహకార వారోత్సవాల నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఈ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ దేశంలో సహకార ఉద్యమం ఒక శతాబ్దానికి పైగా విస్తరించి, ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత ప్రభావంతమైన సామాజిక, ఆర్థిక ప్రయత్నాలలో ఒకటిగా ఉద్భవించిందని అన్నారు. 14న సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ చొరవ పాత్ర, 15న సహకార సంస్థల్లో ఆవిష్కరణ, సాంకేతికత సుపరిపాలన, నవంబర్ 16న వ్యవస్థాపకత ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి పోషించడంలో సహకార సంఘాల పాత్ర, నవంబర్ 17న సహకార సంస్థల రూపాంతం, నవంబర్ 18న సహకార సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, నవంబర్ 19న మహిళలు, యువత బలహీన వర్గాల కొరకు సహకార సంఘాలు, 20న స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, మెరుగైన ప్రపంచం కోసం ముందుకు సాగడంలో సహకార సంస్థల పాత్ర వంటి కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# రాజన్న ఆలయానికి భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 30వేల పైచిలుకు భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.



# పెండింగ్ కేసులపై దృష్టి సారించాలి సిపి

**డివిజన్ స్థాయి నేర సమీక్ష జరిపిన సిపి అభిషేక్ మొహంతి**



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం హుజురాబాద్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని విరివిగా ఉపయోగించాలన్నారు.దీంతో పాత నేరస్థులు పట్టుబడుటకు వీలుంటుందన్నారు . తాళాలు వేసి వున్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలనీ సూచించారు. మోసపూరిత నేరాలకు పాల్పడి , నమోదైన కేసుల్లో గల నిందితులపై గౌరవ కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్ , బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. హుజురాబాద్ డివిజన్ లో గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్ సి, ఎస్ టి కేసులు , పోక్సో కేసులపై సమీక్షించారు. అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం రవాణా , పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. చాలా కాలం నుండి పెండింగ్ లో వున్న కేసుల వివరాలు వాటికి గల కారణాలు తెలుసుకుని వాటిని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో గల నాన్ బైలబుల్ వారెంట్స్ ని అమలు చేయాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు శ్రీనివాస్, కాశయ్య , మాధవి , శ్రీనివాస్, హుజురాబాద్ డివిజన్ కి చెందిన ఇన్ స్పెక్టర్లు , ఎస్సై లతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్యయాన్ని నిర్ధేశించుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాత వార్త:** విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ దిశగా కష్టపడి విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ సప్తగిరి కాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవానికి హాజరై అక్కడి విద్యార్థినులకు బూట్లు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే విద్యార్థులు పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రోత్సహించేవారు లక్ష్యానికి కొద్ది దూరం మాత్రమే తీసుకెళ్లగలరని, మిగతా గమ్యాన్ని ఎవరికి వారే చేరుకోవాలని సూచించారు. కష్టపడి చదువుతే విజయం తప్పకుండా సిద్ధిస్తుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మంచి పుస్తకం మంచి మిత్రుని వంటిదని అన్నారు. పుస్తకం వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే ఏదో ఒక రోజు విజయం సాధిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. వంటగది, డైనింగ్ హాల్ ని తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, ఆహార మెనూ అమలు గురించి పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందజేయాలని సూచించారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నాగార్జున, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.





## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం, రామగుండం, జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు అంటూ నమ్మించి ఓట్లు వేసుకుని అధికారంలోకి వచ్చిన తరువాత పథకాల అమలును విస్మరించి ఆడబిడ్డలకు ఆశ చూపి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఈనెల 14నుండి డిసెంబర్ 9వరకు దినాలను నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అనా న్నారు. గురువారం మంథని పట్టణంలోని గాంధీ విగ్రహం వరకు నల్లబ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగ్యారెంటీలతో 420 హామిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11నెలలు గడుస్తున్నను ఒక్క హామిని అమలు చేయలేదని దీనిలో ముఖ్యంగా ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మానిఫెస్టో చైర్మన్ నియోజకవర్గంలో కూడ ఇంతవరకు ఒక్క పథకం అమలు కాలేదన్నారు. పథకాలు అమలు చేయకపోవటానికి నిరసనగా ప్రజావంచన దినాలను 20 రోజుల పాటు నియోజకవర్గంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిలు ఎందుకు అమలు చేయలేదంటూ గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను ఎండగట్టడానికి డిసెంబర్ 9వరకు చేపట్టే నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్, మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, గొబ్బూరి వంశీరాజ్, ఏలు ్వల గట్టయ్య, మంథని లక్ష్మన్,దేవళ్ల విజయ్‌కుమార్, కనవేన శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణాల పేరుతో రోడ్డును కుదించటం సరైంది కాదు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలో రోడ్ల నిర్మాణం పేరుతో డ్రైనేజీలను నిర్మిస్తూ 60ఫీట్లు ఉన్నరోడ్డును 24ఫీట్లకు కుదించటం సరైంది కాదని కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్‌శర్మ పేర్కొన్నారు. మంథని పట్టణంలో గత కొద్ది రోజుల నుండి అండర్‌గౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పర్యవేక్షణ లేక అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పట్టణంలోని పోచమ్మవాడలో రూ. 20కోట్ల వాటర్ ట్యాంకు ఓపెన్ డ్రైన్‌తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో అనేక అవినీతి జరిగిందని ఆయన పేర్కొన్నారు. మంథనికి కేటాయించిన పనుల్లో లోకల్ కాంట్రాక్టర్లను కాదని ఇతర పట్టణాలనుండి కాంట్రాక్టర్లకు కమీషన్లకోసం పనులు అప్పగించారని ఆయన ఆరోపించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఆర్‌అండ్‌బి రోడ్డుపైన పనులు చేస్తూ 60పీట్ల రోడ్డును 24ఫీట్లకు కుదించి ఓపెన్ డ్రైనేజీ పనులు చేస్తున్నారని ఇట్టి పనులపైన ఏలాంటి అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఈ పనులపైన జిల్లా కలెక్టర్, మంత్రి శ్రీధర్‌బాబు దృష్టి సారించి నాణ్యత కలిగిన పనులు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు.

## రహదారి మధ్యలో గుంత...

## ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం చల్‌గల్ నుండి జగిత్యాల వచ్చే హైవే రహదారి హస్నాబాద్ వద్ద రోడ్డు మధ్యలో వాహనదారులకు ఏర్పడకుండా గుంత ఉండడంతో వాహనాలపై ప్రయాణించే వారికి గుంతపై ప్రయాణించడంతో అనేక ఆరోగ్యపరమైన సమస్యలు కొన్నిసార్లు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ప్రాణం నష్టం జరగకముందే అధికారులు స్పందించి రోడ్డుపై గల గుంతలు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత చర్యలు చేపట్టి రోడ్డుపై గుంతలు లేకుండా చూడాలని స్థానికులు అటుగా ప్రయాణించే ప్రయాణికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన అవసరం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

విద్యార్థులకు విద్యతో పాటు చట్టాల పట్ల అవగాహన అవసరమని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు పుస్తక జ్ఞానం ఒక్కటే కాకుండా చట్టాల గురించి కూడా తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ జ్ఞానం వల్ల భవిష్యత్తులో ఎలాంటి తప్పులు చేయకుండా ఉండడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కమల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, న్యాయవాది కాసు ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, కిష్టస్వామి, జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్‌కై మంచి పౌరులు ఎదగాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశ భవిష్యత్‌కై నేటి బాలలు రేపటి మంచి పౌరులు ఎదగాలని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి సెక్టార్ 2 ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెదిలి అధ్యాపకులు చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధతో నేర్చుకొని పట్టుదలతో కృషి చేసే విజయం తప్పకుండా లభిస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించి అటల్ టింకరింగ్ ప్రదర్శన ఆకట్టుకొంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సభ్యులు చిలుక లక్ష్మి, స్వరూప, బీనాసింగ్ తదితరులున్నారు.

## -లీడర్ అవార్డు అందుకున్న విశ్వకర్మ లెజెండ్ గ్రహీత కొండపర్తి

గోదావరిఖని, ప్రభాతవార్త.

విశ్వబ్రాహ్మణులలో రాజకీయ, ఆర్థిక, సాంస్కృతి, సమాజ సేవ, వృత్తి పనులలో అత్యంత ప్రతిభ కనబరిచిన విశ్వకర్మలకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అందించే విశ్వకర్మ లీడర్ అవార్డును పారిశ్రామిక ప్రాంతానికి చెందిన విశ్వకర్మ లెజెండ్ గ్రహీత రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి అందుకున్నారు.

## పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, డి.వేణులతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే మూడు నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు తదితర అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, విద్యుత్ శాఖ, జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిఎం పరిశ్రమలు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, రోడ్లు భవనాల శాఖ, ఈఈ మౌసింగ్, మున్సిపల్ కమిషనర్, పిడి జాతీయ రహదారులు, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాలు వచ్చిన నిధులు, వాటి వినియోగం వివరాలను తెలుసుకొని రోగులకు మరింత సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిఎం శ్రీ పథకం కింద 11 పాఠశాలలకు నూతన భవనాలు, సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు 20కోట్ల నిధులు వచ్చాయని, వీటిని పూర్తిగా వినియోగించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 542 ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన కోసం సమగ్ర శిక్ష అభియాన్‌లో అందుబాటులో ఉన్న నిధుల వినియోగం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో పిల్లల పోషక లోపాలను తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సుల్తానాబాద్‌లో జరిగిన దుర్ఘటనలు మరో మారు జరగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణ పనుల స్థితిగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు, మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. పకడ్బందీగా కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ పిహెచ్‌సిల ద్వారా మెరుగైన చికిత్సలు అందించేందుకు 15 కోట్ల వరకు అవసరమవుతాయని, దీనిపై ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన ఆనరు. జిల్లాలో నూతనంగా 16 సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్‌బిఎస్‌కె కింద 10బృందాలు ఉన్నాయని, వేరు ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి పిల్లల వైద్య స్థితిగతులను పరీక్షిస్తారని, ప్రతి రోజూ ఉదయం 120 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు జరుగుతాయని అన్నారు. రామగుండం జనరల్ ఆసుపత్రి బలోపేతం చేశామని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి నూతన కనెక్షన్లు, విద్యుత్ స్తంభాల మార్పు, మొదలగు సేవలు వినియోగదారులకు సత్వరం లభించేలా చూడాలని అన్నారు. అనంతరం దిశా కమిటీ సమావేశం వివరాలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ విలేకరుల సమావేశం ర్పాటు చేసి తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ఒకే దిశ సమావేశం జరిగిందని, పెద్దపల్లి ప్రాంతం కొంత నిర్లక్ష్యానికి గురైందని, ఈ రోజు అధికారులతో రివ్యూ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించి, పెద్దపల్లి ప్రాంతానికి నిధులు తీసుకు వచ్చే విధంగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని, ప్రతి మూడు నెలలక ఒకసారి దిశ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కాకా ఆశీర్వాదంతో పెద్దపల్లి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డిఆర్‌డిఓ రవీందర్, జిల్లా అధికారులున్నారు.



## కాకతీయ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త

మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని కాకతీయ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహాసీల్దార్ రాజయ్య మాట్లాడుతూ కాకతీయ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో ఫలితాలు సాధించటం అభినందనీయమన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. గత సంవత్సరం పదవతరగతిలో 10 జిపిఏ సాధించిన నలుగురు విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించి వారికి ప్రోత్సా హకంగా రూ.10వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్సు పర్సన్ గీట్ల భరత్‌రెడ్డి,పాఠశాల డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, శ్రావన్‌రెడ్డి, స్రవంతి, పావనితో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో అలరించిన బాలల దినోత్సవ వేడుకలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషాచలపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ జన్మదినం ఈ ఉత్సవం జరుగుతుందని నెహ్రూకు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త :



బాలల దినోత్సవంని పురస్కరించుకుని కాటారం మండలంలోని దేవరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయంకృషి స్వఛ్ఛంద సేవ సంస్థ మరియు పిరమిల్ ఫౌండేషన్ సంయుక్తముగా నిర్వహించిన క్విజ్ , ఎస్సై మరియు డ్రాయింగ్ పోటీలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రములో భాగముగా ముఖ్య అతిథిగా కాటారం మండల విద్యాధికారిని శ్రీదేవి మేడం మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలిగి వారి యొక్క ఉన్నత భవిష్యత్తుకి పునాదులు వేయాలని అలాగే నేటి పిల్లలే రేపటి పౌరులు గా ఎదిగి భావి భారతాన్ని నిర్మించాలి అని వారు తెలిపారు. అలాగే మా పాఠశాలకు మొదటి సారిగా విచ్చేసిన స్వయంకృషి సంస్థ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. అలాగే స్వయంకృషి స్వచంద సేవ సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించాలని ముఖ్య ఉద్దేశ్యము తో 10/10 జీపిఏ సాధించిన బాలికలకు 5000 రూపాయలు, బాలురకు 3000రూపాయలు అందచేస్తారని తెలపటం జరిగింది. కార్యక్రమము అనంతరం ఈ పోటీలలో పాల్గొన్న పిల్లలకు స్వయంకృషి టీం బహుమతులు అందచేయటం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ బాబు , కిషన్ నాయక్ , సంపత్ , వరంసింగ్ , రాజయ్య , నర్సమ్మ , పద్మ మరియు స్వచంద సంస్థ సభ్యులు సందీప్ , రాజశేఖర్ ,హైమద్ ,బాకీయమన్ మరియు భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు



కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కె) ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల సందర్భంగా వైస్ చైర్మన్ దబ్బేట స్వామి చేతుల మీదుగా సహకార జెండా ఆవిష్క రణ మహోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్ , ఐలి రాజబాబు, దండ్రు రాజయ్య. రైతులు మరియు సీఈఓ ఎడ్ల సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త





కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల మాదిరి స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెన్కోలో మాకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కు వినతి

మల్హర్ రావు, నవంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల, కాపురం గ్రామాల జెన్కో ఉపరితల బొగ్గు గనుల వలన నిర్వాసితులు గా మారిన తమను ఆదుకోవాలని భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జెన్కో సంస్థ బొగ్గు తవ్వకాల కోసం భూమిని సేకరిస్తున్న సమయంలో తాడిచర్ల కాపురం గ్రామాల్లోని కొంతమంది రైతులకు నష్టపరిహారం అందించడం లేదని, ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన సన్న ,చిన్న కారు రైతులని, కాపురం శివారులోని488, 489, 574,586 సర్వేనెంబర్ లో రైతులకు నష్టపరిహారం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు బొగ్గు తవ్వకాల కోసం భూసేకరణ చేస్తున్న సమయంలో గ్రామస్తులతోని, రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన. ఆనాటి జెన్కో అధికారులు తాడిచర్ల గ్రామంలోని నిరుద్యోగులకు జెన్కోలో మూడు వేల ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో హామీ ఇచ్చారని వాటిని నేటి వరకు అమలుపరచలేదని, మా జీవనోపాధికి ఆధారమైన భూములను కోల్పోయి మేము ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని, అధికారులు గతంలో చెప్పిన మాదిరిగా మా గ్రామంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వినతి పత్రం ద్వారా తెలియజేశారు ఆనాడు మా వ్యవసాయ భూములను తీసుకున్న జెన్కో సంస్థ బొగ్గు తవ్వకాల ప్రాంతానికి దగ్గరగా ఉండి డేంజర్ జోన్ లో మా ఇండ్లు ఉన్నందున మమ్ముల్ని సురక్షిత ప్రాంతాలకి తరలించాల్సిందేనని జన్కో సంస్థ గతంలో మేము నివాసముంటున్న ఇళ్లను సర్వే చేసి నెంబర్లు వేసినారు, ఓపెన్ కాస్ట్ ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్న మమ్ముల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు మేము నివాసముంటున్న ఇండ్లు బ్లాస్టింగ్ దాటికి తట్టుకోలేక బీటలు వాడుతున్నాయి ఒకటి రెండు ఇండ్లు నేలమట్టమయ్యాయి ప్లాస్టింగ్ తర్వాత వచ్చే ఎక్కువగా దుర్వాసనను వెదజల్లుతుంది దీనివలన చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు వృద్ధులకు శ్వాసకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు వేసవికాలంలో నీటి ఎద్దడికి గురవుతున్నామని తెలియజేశారు ప్రస్తుతం ఏఎంఆర్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులు శ్రమ దోపిడి గురవుతూ తక్కువ వేతనానికి పని చేస్తున్నారు దీంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ సతమతమవుతున్నారు వారిని ఆదుకునే విధంగా ఉద్యోగస్తులకు జీవో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా భూనిర్వాసిత కమిటీ మంత్రికి విన్నవించారు.

## లిటిల్ ఛాలెంజర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మహదేవపూర్(కాటారం), నవంబర్ 14, ప్రభాతవార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ ప్రైవేటు విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల మాదిరి స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజులా రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## నాణ్యమైన బొగ్గును అందిస్తేనే సింగరేణికి మరిన్ని లాభాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

నాణ్యమైన బొగ్గును అందిస్తేనే సింగరేణికి మరిన్ని లాభాలు వచ్చి సంస్థకు మరింత భవిష్యత్ ఉంటుందని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై బొగ్గు నాణ్యత జెండా ఆవిష్కరించి, అనంతరం ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలు మాత్రమే ముఖ్యం కాదని, నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు సరఫరా చేయాలని అన్నారు. బొగ్గు నాణ్యత ఆవశ్యకతను, నాణ్యత లోపిస్తే జరిగే విపత్కర పరిస్థితి, నాణ్యతను పెంపొందించే చర్యలను ఈ సందర్భంగా జిఎం వివరించారు. ప్రతి అధికారి, సూపర్ వైజర్, ఉద్యోగులు బాధ్యతతో మెదిలి నాణ్యత విషయంలో రాజీపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, ఎస్ఓటుజిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఏజంట్ చిలుక శ్రీనివాస్, డిజిఎం క్వాలిటీ సాయి ప్రసాద్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, అధికారులు ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, హన్మంత రావు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ వచ్చాక సింగరేణిలో మరింత రాజకీయ జోక్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ హయాంలో కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణిలో మరింత రాజకీయ జోక్యం పెరిగిపోయిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. రాష్ట్రంలో మార్పు అంటే ఇదే అని ఆయన ప్రశ్నించారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి సివిల్ డిపార్ట్‌మెంట్ కార్మికుల చేరిక సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు మార్పు కోరుకుంటు సింగరేణిలో ఎఐటియుసిని, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలకు, అభివృద్ధి పనుల కోసం వాడుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం మేమే చేసామని గొప్పగా ప్రచారం చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. సింగరేణి ప్రభుత్వ సంస్థ కాదని, ప్రభుత్వ రంగ సంస్థని, సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే హక్కు లేదని అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 33వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని, బకాయిలు వస్తేనే సింగరేణి మనుగడ కొనసాగుతుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించిందని, దీని వల్ల భవిష్యత్‌లో ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, కార్మిక వ్యతిరేక విధానాలపై ఎఐటియుసితోపాటు పలు కార్మిక సంఘాలు పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు స్ట్రక్చర్ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని యాజమాన్యంను కోరడం జరిగిందని తెలిపారు. సివిల్ డిపార్ట్‌మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీ సైదాలు మాట్లాడారు. నాయకులు నర్సింగ రావు, ఆకునూరి శంకరయ్య, అటికేటి రాజు, వొన్నాల లక్ష్మీనారాయణ, జెరిపోతుల దేవయ్య, దాసరి శ్రీనివాస్, మేకల లింగయ్య, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులు విరజిమ్మిన శివాలయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

మార్కండేయ శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీ మార్కండేయ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపార్చన మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. తొలి రోజు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 20వేల దీపాలను వెలిగించారు. శివాలయ ఆచార్యులు రాఘవచార్యులు లక్షదీపార్చన విశిష్టతను వివరించి, బోళాశంకరుడికి మహిళా భక్తులచే పంచామృతాలతో అభిషేకింపజేసి, వివిధ పూలతో అలంకరించి, నక్షత్ర హారతితో స్వామివారిని ఆరాధించారు. తదుపరి సుతారి వాణి, ఉడవేన కమల, బండారి అనూష, రావుల రాణి, మేతి మాలతి జ్యోతిప్రజ్వలన చేసి, మహిళా భక్తులచే ఇరవై వేల దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వారు అమ్మవారికి కానుకగా తోట సంధ్యారాణి, ఆకుల రాధా చీరలను బహుకరించారు. ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి బండారి రాజమల్లు, కోశాధికారి గడ్డం రవి గౌడ్, ముఖ్య సలహాదారు కొండి లక్ష్మీపతి, సభ్యులు తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, తోకల మల్లయ్య, బోయిన కొమురయ్య, దిడ్డి ఎల్లయ్య, చిలక శ్రీనివాస్, వీరారెడ్డి, రాపల్లి సాంబమూర్తి, సిరిపురం రమేష్, మాటేటి సతీష్, బొద్దుల వేణు, దారా శ్రీనివాస్, ఆదేపు రాజమౌళి తదితరులున్నారు.